

ప్రతి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శనివారం 31 జనవరి 2026 పేజీలు 8


## ఎన్నికలను పగడ్బందీగా నిర్వహించాలి

### - ఓట్ల లెక్కింపుకు పక్కా ఏర్పాట్లు



**ఆత్మకూరు /సూర్య న్యూస్:** మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బందికి సామాగ్రి డిస్ట్రిబ్యూషన్, ఓట్ల కౌంటింగ్ కోసం పక్కా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారంకలెక్టర్ ఆత్మకూరు, అమరచిం తలోని మున్సిపల్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్ల కేంద్రాల్ని సందర్శించి, ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిటర్నింగ్ అధికారులు పబ్లిష్ చేసిన ఎన్నికల నోటీస్ ఫామ్ 1 పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణకు నేడు చివరి రోజు అని ఇంక నామినేషన్ వేయాల్సిన వారు ఉంటే ఐదు గంటల లోపు వచ్చి వేయాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ల స్వీకరణలో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, స్వీకరించిన నామినేషన్లను ఎప్పటికప్పుడు 'టి–పోల్' (టీపోల్) వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్వహించాలని సూచించారు. హెల్ప్‌డెస్క్‌లో నామినేషన్లు వేయడానికి వచ్చేవారికి కావాల్సిన సమాచారాన్ని అందించాలని సూచించారు. ఓటర్ జాబితాను కూడా అందుబాటులో ఉంచాలని సూచించారు. కౌంటింగ్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ పరిశీలన ఆత్మకూరు పురపాలికకు సంబంధించి ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల, అమరచింత పురపాలికకు సంబంధించి అమరచింత ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేయనున్న ఎన్నికల సామగ్రి పంపిణీ, సేకరణ, మరియు ఓట్ల లెక్కింపు కేంద్రాలను కలెక్టర్ తనిఖీచేశారు. ఎన్నికలవిధుల్లో పాల్గొనే సిబ్బందికి ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ కొరకు ఫిబ్రవరి 9వ తేదీ సాయంత్రంలోగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు పూర్తి చేయాలన్నారు. రూట్ల వారీగా టెంట్లు వేసి వార్డుకో టేబుల్ చొప్పున ఏర్పాట్లు చేయాలని సూచించారు. విశాలప్రదేశంలో సులువుగా అర్థమయ్యేలా ఫ్లెక్సీలుఏర్పాటు చేయాలని తెలియజేశారు. ఓట్ల లెక్కింపు కేంద్రంలో అవసరమైన అన్ని వసతులు కల్పించాలని అధికారులను ఆదేశిం చారు. పటిష్టమైన బారికేడ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్‌ను స్వయంగా పరిశీలించి, భద్రతా పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యాదయ్య, డీఎస్పీ వెంకటేశ్వర్లు మరియు ఎమ్మార్వో షేక్ చాంద్ పాషా, ఎంపీడీవో శ్రీపాద, సీఐ శివకుమార్, ఎస్సై జయన్న, మున్సిపల్ కమిషనర్ శశిధర్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఇండ్ల నిర్మాణాలలో వేగం పెంచాలి

### - నిర్మాణాలలో ప్రగతి సాధించకపోతే చర్యలు
### - అధికారులు పనితీరు మార్చుకోవాలి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకంపై అలసత్వం ప్రదర్శిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో జిల్లా వెనుకబడి ఉండటంపై ఆమె తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయిలో ఎంపీడీవోలు సమన్వయంతో పనిచేసి వారం రోజుల్లో ఇండ్ల నిర్మాణ పనులను వేగంగా చేయించాలని, అవసరమైతే ఒకటి రెండుసార్లు లబ్ధిదారులను కలిసి పనులు చేయించాలన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల లక్ష్య సాధన పై కలెక్టర్ అన్ని మండలాల ఎంపీడీవోలు, ఎంపివోలు, ఏఈలు, పంచాయతీ కార్యదర్శులతో మండలాల వారీగా సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఇండ్ల నిర్మాణాలలో దామరగిద్ద మండలం అత్యంత వెనుకబడి ఉండటంపై ఆ మండల ఎంపీడీవోను సంజాయిషి అడిగారు. పద్ధతి మార్చుకోవా లని, పనితీరు మెరుగు పరచుకోవాలని తేల్చి చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలే కాకుండా ఉపాధి హామీ పథకం కింద కూలీలకు వంద రోజుల పని కల్పించడంలో కూడా జిల్లా ప్రగతి మిగతా జిల్లాల కంటే చాలా వెనక బడి ఉందని కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. అధికారులు ఇకపై స్థానికంగానే ఉండాలని కరాఖం డిగా తెలిపారు. ఇండ్ల నిర్మాణాలలో టార్గెట్ పూర్తి చేసిన గ్రామాల పంచాయతీ కార్యదర్శులను కలెక్టర్ అభినందించారు. టార్గెట్ ఎలా రీచ్ అయ్యారో ! మిగతా పంచాయతీ కార్యదర్శులకు తెలియజేయాలని సూచించారు. అలాగే జిల్లాలోని అన్ని గ్రామాలకు కొత్త సర్పంచులు వచ్చారని, వారితో సమన్వయం చేసుకుని పరిపాలనను ముందుకు సాగించాలని, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరాకు ఆటంకం కలగకుండా కార్యదర్శులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాల న్నారు. గ్రామాలలో ఆస్తి పన్ను వసూళ్ల పై దృష్టి పెట్టాలని తెలిపారు. వారం రోజుల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ప్రగతిని తాను స్వయంగా పర్యవేక్షిస్తానని, లక్ష్యసాధన పైదృష్టి పెట్టనివారిపై చర్యలు తీసుకుంటారని ఆమె స్పష్టం చేశారు. ఈ సమీక్షలో హౌసింగ్ పీడీ శంకర్ నాయక్, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## యూరియాకోసం రైతుల్లో ఆందోళన అవసరం లేదు

### - యాప్ ద్వారా పూర్తి పారదర్శకత : ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**ఉప్పునుంతల సూర్యన్యూస్:** రైతులు ఇకపై యూరియాకోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని యూరియా పంపిణీలో నూతన విధానాన్ని అమలు చేస్తోందని ఆయన తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్లాట్ బుకింగ్ విధానం ద్వారా రైతులకు కావలసిన యూరియాను పారదర్శకంగా అందిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. యూరియా అవసరమైన రైతులు ముందుగా స్లాట్ బుకింగ్ చేసుకోవడం ద్వారా తమ సాగు విస్తీర్ణానికి అనుగుణంగా అవసరమైన యూరియా బస్తాలను పొందవచ్చని తెలిపారు. స్లాట్ బుక్ చేసిన 24 గంటల లోపే రైతులకు యూరియా

మిగతా 2లో

## ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్‌నగర్, సూర్యప్రతినిధి:** ఫిబ్రవరి 25వతేదీ నుండి మార్చి 13వతేదీ వరకు జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలో వి.సి. సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ విషయమై సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఫిబ్రవరి 25 నుండి మార్చి 13 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరగనున్నాయని తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనున్నాయని తెలిపారు. ఫిబ్రవరి 2 వ తేదీ నుండి ఫిబ్రవరి 21 వరకు 34 కేంద్రాల్లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు,మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించటం జరుగుతుందని ఆమె తెలిపారు. జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం పరీక్షలకు 21,884 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరు కానున్నట్లు అధికారులు వివరించారు. ఇంటర్ మొదటి సంవత్సరం జనరల్ 8983 మంది, ఒకేషనల్ 1876 మంది మొత్తం 10,859 మంది, రెండవ సంవత్సరం జనరల్ 9169, ఒకేషనల్ 1856 మంది విద్యార్థులు, మొత్తం 11,025 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. ఇంటర్ మొదటి,రెండవ సంవత్సరం పరీక్షల కోసం 35 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 17, తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ జూనియర్ కళాశాలలో 1, తెలంగాణ మైనార్టీ గురుకుల జూనియర్ కళాశాలలో 2, ప్రైవేట్ అన్ ఎయిడెడ్ జూనియర్ కళాశాలల్లో 15 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆయా శాఖల అధికారులకు పలు సూచనలను, ఆదేశాలను జారీ చేస్తూ...పరీక్షల సందర్భంగా 144 వ సెక్షన్ విధించాలని, ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్లు ఏర్పాటు చేయాలని, పరీక్షా కేంద్రం చుట్టూ జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్షలు నిర్వహించే ఫిబ్రవరి 25 నుండి మార్చి 13 వరకు ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఇవ్వాలని, సీసీకెమెరాల మధ్య పరీక్షలు నిర్వహించనున్నందున విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం ఉండకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను కోరారు. అదేవిధంగా పరీక్షల సమయంలో పరీక్ష కేంద్రాలలో తాగునీరు, లైటింగ్, ఫర్నిచర్, ఫ్యాన్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షాకేంద్రాలలోనగర, పట్టణ ప్రాంతాలలో, మండలం లలో పారిశుధ్యం నిర్వహణకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు ఫస్ట్ ఎయిడ్, ఏఎన్ఎం లను, మందులు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. ఆర్టీసీ అధికారులు గ్రామీణ ప్రాంతం నుండి అలాగే పట్టణ ప్రాంతాలలో సరైన బస్సులు నడపాలని, విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. పోస్టల్ అధికారులు

మిగతా 2లో

సూర్య
www.suryaa.com
శనివారం
31 జనవరి 2026

## మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షలకు దరఖాస్తుల ఆహ్వానం



**కోడేరు, సూర్యన్యూస్:** మండలకేంద్రంలోని మోడల్ పాఠశాలలో 2026బి2027 విద్యా సంవత్సరానికి గాను ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఆన్లైన్‌లో దరఖాస్తుల ప్రక్రియ మొదలైందని ప్రిన్సిపల్ కే రాఘవేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉన్నత విద్యను ఆంగ్ల మధ్యంలో బోధించడంతోపాటు ఉచిత యూనిఫార్మ్స్, నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్ విద్యార్థులకు ఉచితంగా అందజేయబడుతుందని వారు తెలిపారు. విద్యార్థుల మానసిక సామర్థ్యాన్ని పెంపొందించే ఉద్దేశంతో యోగా, కరాటే తరగతులు కూడా నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఆరవ తరగతిలో 100 సీట్లు గాను అదే విధంగా 7, 8, 9, 10 తరగతిలో మిగులు సీట్లకు నోటిఫికేషన్ ద్వారా దరఖాస్తుల ప్రక్రియ మొదలైంది అన్నారు. ఇట్టి అప్లికేషన్ స్వీకరణ జనవరి 28 నుండి ఫిబ్రవరి 28 వరకు కొనసాగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. విద్యార్థులు తెలంగాణ మోడల్‌స్కూల్ వెబ్సైటు ను సందర్శించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. యిట్టి పరీక్షలకు హాల్ టికెట్లు ఏప్రిల్ 9 నుంచి అందుబాటులో ఉంటాయని ఏప్రిల్ 19న కోడేరు మోడల్ స్కూల్లో ఆరవ తరగతికి ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు ఏడు నుంచి పదవ తరగతి వరకు మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు పరీక్షలు ఉంటాయని ఆయన తెలిపారు.

## విజయవంతమైన కంటి చికిత్స శిబిరం



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ సూర్య న్యూస్ :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా శుక్రవారం పాత కలెక్టరేట్ భవనం 102 గది లో నిర్వహించిన కంటి చికిత్స శిబిరం విజయవంతమైనట్లు నాగర్ కర్నూల్ ఆప్తాలమిక్ అధికారి కొత్ర బాలాజీ తెలిపారు. ఈ శిబిరంలో జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 86 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా,అందులో అర్హులైన క్యాటరాక్ట్ పొరగల 38 మందిని గుర్తించి ప్రత్యేక అంబులెన్స్‌లో లయన్ రాంరెడ్డి కంటి ఆసుపత్రికి పంపినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది వై. శ్రీనివాసులు, సుకుమార్ రెడ్డి, నరసింహ, చెన్నకేశవులు, ప్రకాష్, సురేష్ ,ఋా చారి, సురేష్ చారి,తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలి



**వంగూరు సూర్యన్యూస్.** కుష్టువ్యాధినినిర్మూలించడానికి గ్రామస్తులందరు సహకారం అందించాలని హెల్త్ అసిస్టెంట్ మేషక్ అన్నారు. గాంధీ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో హెల్త్ ఆసిస్టెంట్ మేషక్ కుష్టు వ్యాధిని నిర్మూలిస్తామని గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. కుష్టు వ్యాధి లక్షణాలను గుర్తించిన వెంటనే రోగులకు చికిత్స అందించడానికి ప్రయత్నం చేస్తామని రోగులపట్ల గౌరవంతో ఉంటామని గ్రామస్తులు ప్రతిజ్ఞ చేశారు. సర్పంచ్ యాదయ్య ఉపసర్పంచ్ భాస్కర్ వార్డు సభ్యులు గ్రామ కార్యదర్శి రమేష్ వైద్య సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభాల ఏర్పాటు - ఏళ్ల కల సాకారం



**నర్వ సూర్య న్యూస్:** విద్యుత్ స్తంభాల ఏర్పాటు ఏళ్ల తరబడి ఉన్న కల సాకారం. నర్వ మండల పరిధిలోని కుమార్ లింగంపల్లి గ్రామంలో 30 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న విద్యుత్ సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం దొరికింది. గ్రామంలో కొత్త గేరి లో విద్యుత్ స్తంభాలు లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలకు తాజాగా గ్రామ సర్పంచ్ మెట్ల శివ ఆధ్వర్యంలో అదేవిధంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్తంభాల ఏర్పాటు పనులు ప్రారంభించడం ఆనందాన్ని కలిగిస్తోంది. ఇప్పటివరకు సరైన విద్యుత్ సదుపాయం లేక గ్రామస్తులు రాత్రి వేళల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ముఖ్యంగా ఈ యొక్క సమస్యను నర్వ మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల దృష్టికి తీసుకువెళ్లగా, మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి తో మాట్లాడి విద్యుత్ స్తంభాలను ఇప్పించడం జరిగింది. పలు మార్లు అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లిన గ్రామస్తుల విజ్ఞప్తి ఫలించి ఇప్పుడు విద్యుత్ స్తంభాల ఏర్పాటు జరుగుతోంది. ఈ పనులు పూర్తయిన తర్వాత గ్రామంలో నిరంతర విద్యుత్ సరఫరా అందుబాటులోకి రానుంది. దీంతో గ్రామ అభివృద్ధికి కొత్త ఊపు రానుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తులు ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రజాప్రతినిధులకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రైతుల్లో ఆందోళన అవసరం లేదు

(మొదటిపేజీ తరువాయి)

అందే విధంగా ఈ వ్యవస్థను రూపొందించినట్లు చెప్పారు. ఈ విధానం వల్ల యూరియా పంపిణీలో గందరగోళం, ఆలస్యం లేకుండా ప్రతి రైతుకూ న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. రైతులకు యాప్ వినియోగంలో ఏవైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే మండల వ్యవసాయ అధికారి కొత్ర రమేష్ లేదా ఆయా క్లస్టర్ల వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కొత్ర రమేష్ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్టాఆనశీత రెడ్డి, మాజీ ఎంపీపీ అరుణ నరసింహారెడ్డి, ఉప్పునుంతల సర్పంచ్ చింతగల శ్రీనివాసులు, అచ్చంపేట వ్యవసాయ కమిటీ డైరెక్టర్ రత్లావత్ కృష్ణ, ఉప సర్పంచ్ అంతటి శైలజ, పెద్దాపురం ఉపసర్పంచ్ నరేష్ యాదవ్, రతన్ సింగ్, ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆబ్కారీ శాఖ దాడులు : బెల్లం పానకం ధ్వంసం



**ఊర్కొండ: సూర్య న్యూస్:** ఆబ్కారీ శాఖ దాడులు చేసి బెల్లం పానకం ధ్వంసం చేసిన సంఘటన వండలవుంలో చోటుచేసుకుంది. డిటిఎఫ్ సీఐ రాజ్యలక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని భావాజి తండాలో శుక్రవారం సారాయి తయారు చేసే స్థావరాలపై దాడులు నిర్వహించమని అన్నారు. బావాజీ తండాలో 250 లీ. ఎఫ్ జే వాష్, 30 కిలోల బెల్లం,బి30 కిలోల పటికను అక్కడికక్కడే ధ్వంసం చేయడం జరిగిందని అన్నారు. ఆబ్కారీ శాఖ అధికారులు డిటిఎఫ్ సిఐ రాజ్యలక్ష్మి, కల్వకుర్తి ఎస్ ఐ వివేక్, సిబ్బంది నార్య, పరుశరామ్, తిరుపతి రెడ్డి తదితరులు ఉన్నారు

## నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**శ్రీరంగాపూర్ సూర్య న్యూస్** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని నూతనంగా ఎన్నికైనటువంటి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బాలరాజ్, ఉపాధ్యక్షులు శివసాగర్, ప్రధాన కార్యదర్శి కేశపాగ నారాయణ, సంయుక్త కార్యదర్శి ల్యాబ్ సురేష్, నరేష్ గౌడ్ కోశాధికారి, కార్యవర్గ సభ్యులు హరీష్ గౌడ్, శ్రీనివాసులు, నరేష్, కిట్టు స్వామి మరియు గౌరవ అధ్యక్షులు రంగస్వామి, రవీందర్ గౌడ్, వేణుగోపాల్ లని మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా వారిని శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్డి చర్ల శ్రీహరి గ్రామ అధ్యక్షుడు గోవిందు, విష్ణు ముదిరాజు, రామచంద్రయ్య యాదవ్, బహుజన రమేష్, వార్డ్ సభ్యులు నవీద్,మరియు పశువుల శేఖర్,అబ్దుల్ సమీర్, రాజవర్ధన్, రామరాజు, తిరుపతయ్య, వెంకటేష్, రవి, కుమ్మరి శేఖర్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్,బిజెపి నూతన సర్పంచులకు సన్మానం



**చిన్నంబావినవార్య వేంజరీ న్యూస్ :** చిన్నంబావి మండల బీఆర్ఎస్, బిజెపి నూతనసర్పంచ్ లు ఎన్నికైన సందర్భంగా మాజీ జెడ్పిటిసి వెంకటరమణమ్మ చిన్నారెడ్డి దంపతులు ఘనంగా సన్మానం చేశారు. శాలువా కప్పి, పూలబోకేతో అభినందనలు తెలియజేశారు. అమెరికా పర్యటన ముగించుకొని తిరిగి వచ్చిన సందర్భంగా అదేవిధంగా మాజీజెడ్పి టిసి, వెంకటరమణ చిన్నారెడ్డి కి పలువురు బొకే ను అందించారు. ఈయొక్క సమావేశంలోగూడెం సర్పంచ్ వెంకట్ రెడ్డి, వెలగొండ సర్పంచ్ శరత్ కుమార్ రెడ్డి, చెల్లెపాడు సర్పంచ్ నరసింహ, మాజీ సర్పంచ్ రంజిత్, చిన్నంబావి ఉపసర్పంచ్ బుచ్చన్న, వీరితోపాటు గూడెం గ్రామ బాలకృష్ణ, విష్ణు సాగర్, శ్రీనివాసులు, సింగోటం బాలస్వామి, గుంటి నారాయణ, మేకల గోపాల్, మేకల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

(మొదటిపేజీ తరువాయి)

ప్రశ్నపత్రాలు భద్రంగా డిపాజిట్ చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఇంటర్ పరీక్షల నిర్వహణ ప్రశాంతంగా నిర్వహించేలా ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సంబంధిత శాఖల అధికారులను కోరారు. ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా పరీక్షలను సవ్యంగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారిణి కౌసర్ జహాన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, విద్యుత్, ఆర్టీసీ, సమాచార, పోస్టల్, తదితర శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## బార్ అసోషియన్ ఆధ్వర్యంలో ప్రశాంతంగా ఎన్నికలు - కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా జరిగిన స్టేట్‌బార్ కౌన్సిల్ ఎన్నికలు నారాయణపేట జిల్లా కేంద్రంలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో ప్రశాంతంగా ముగిశాయి ఇట్టి ఎన్నికలకు ఎన్నికల అధికారిగా స్టేట్ హై పవర్ కమిటీ స్థానిక న్యాయవాది కురుమన్న గౌడ్ ను ప్రకటించగా 78 ఓట్లు గాను 76 ఓట్లు పోలై 98% ఓటింగ్ వేశారు ఈ సందర్భంగా సీనియర్ జూనియర్ న్యాయవాదులందరూ ఓటింగ్లో ఉత్సాహంగా పాల్గొని రాష్ట్రవ్యాప్తంగా పోటీ చేస్తున్న 203 అభ్యర్థులకు గాను 25 మంది అభ్యర్థులను ఎన్నుకోబోతున్నారని అందులో ఐదు మంది మహిళలు న్యాయవాదులు ఉంటారని ఎన్నికల అధికారి కురుమనగౌడ్ తెలిపారు. స్థానిక సీనియర్ న్యాయవాదులు నాగురావు నామాజీ వెంకట్ రెడ్డి నింగి రెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులు దామోదర్ గౌడ్ కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్ మాజీ అధ్యక్షులు రాజేశ్వర్గౌడ్ న్యాయవాదులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ తరపున ఏ-ఫామ్ అందజేసిన డిసిసి అధ్యక్షులు



**మహబూబ్‌నగర్, సూర్యప్రతినిధి:** కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్‌కు గురువారం కాంగ్రెస్ పార్టీ తరపున డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ ఏ-ఫామ్ అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చంద్రకుమార్ గౌడ్, బెక్కరి మధుసూదన్ రెడ్డి, డిసీసీ మీడియా సెల్ కన్వీనర్ సిజే బెనహర్ పాల్గొన్నారు.

## బాల కార్మికులకు ఎగ్జామ్ ఫీజును కట్టిన అదనపు కలెక్టర్



**మహబూబ్ నగర్, సూర్య ప్రతినిధి:** అదనపు కలెక్టర్ ం వి న ా య మ ధ ు న ూ ద న్ నాయక్ ఆపరేషన్ స్మైల్, ముస్కాన్‌లో పట్టుకున్న బాల కార్మికులకు ఓపెన్ టెన్త్, ఇంటర్మీడియట్ చదువుటకు గాను ఎగ్జామినేషన్ ఫీజుతాను సొంతంగా డబ్బులు కట్టి వారికి మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆకాంక్షించారు. అలాగే బాలకార్మికుల ఎగ్జామ్ ఫీజు నిమిత్తం 12,400/- రూపాయలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ జరీనా బేగం, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ శివయ్య , డిసిపిఓ నర్మద మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## గూడులేని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు - మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్ రెడ్డి



**మల్దకల్ సూర్య న్యూస్:** గూడు లేని నిరుపేదలందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందని, అర్హులైన పేదలు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవాలని మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని తాటికుంట గ్రామంలో శుక్రవారం కుమ్మరి దేవమ్మ, కుమ్మరి లక్ష్మన్న నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇళ్ళను మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచ్ బి. సరోజ, నరసింహులు, పంచాయతీ కార్యదర్శి శివన్న తో కలిసి ముగ్గుపోసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో 27 ఇంద్రమ్మ ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

సూర్య
www.suryaa.com



## భారతీయ నూనె గింజల పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కిసాన్ మేళలో పాల్గొన్న నల్లమల రైతులు




**పదర. సూర్యన్యూస్.** భారతీయ నూనె గింజల పరిశోధన సంస్థ రాజేంద్రనగర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నర్మ్కాడ, శంషాబాద్ ఫాం దగ్గర నిర్వహించిన కిసాన్ మేళ కు జాతీయ నూనె గింజల రైతు సదస్సుకు నల్లమల ప్రాంతానికి చెందిన రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం తో నూనె గింజల పంటల పైన అవగాహన, పంటల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ సదయ్య. డాక్టర్ సిద్ధప్ప. డాక్టర్ దివ్య. డా. ఈశ్వర్ రెడ్డి, మాధురి మరియు రైతులు అంజయ్య. ఆంజనేయులు. వెంకటయ్య. జగతయ్య. రామకోటి. నిరంజన్. వెంకటేశ్వర్లు. శ్రీనివాసరెడ్డి. తిరుపతయ్య గౌడు. బాలస్వామి. వెంకటేశ్వర్లు. పాల్గొన్నారు.

## పియు క్యాంపస్ గర్ల్స్ హాస్టల్లో డైనింగ్ హాల్ ప్రారంభం



**మహబూబ్‌నగర్ పియుసూర్యన్యూస్:** శుక్రవారం పాల మూరు విశ్వవిద్యాలయంలో బాలికల హాస్టల్ ను పాలమూరు విశ్వవి ద్యాలయం ఉపకులపతి జీఎన్ శ్రీనివాస్ ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జీఎన్‌శ్రీనివాస్ ,అతిథులుగా ప్రొఫెసర్ పి రమేష్ బాబు పాల్గొని ప్రారంభించారు. ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ,విద్యార్థులు మంచిగా చదువు కో వాలంటే మంచి పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవాలని అందులో ఆకుకూరలు, రాగి జావా,చపాతీ , ఎక్కువగా తీసుకోవాలి అని సూచించినారు, ప్రస్తుతము రెండు డైనింగ్ హాల్స్ ఉన్నందున తొందరగా టిఫిన్ చేసి క్లాసులకు హాజరు కావాలని సూచించారు. డైనింగ్ హాల్స్ పరిసరాలలో శు భ్రంగా ఉంచు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమములో అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ ఎన్. చంద్ర కిరణ్ ,పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ కే ప్రవీణ ,యూనివర్సిటీ పీజీ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ డి మధుసూదన్ రెడ్డి ,అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ నూర్జాన్ ,చీఫ్ వార్డెన్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మానేమోని కృష్ణయ్య, కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ కరుణాకర్ రెడ్డి, ప్రిన్సిపల్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ డాక్టర్ సిహెచ్. రవికాంత్ ప్రిన్సిపల్ పీజీ సెంటర్ కొల్లాపూర్ డాక్టర్ మార్క్ పోలోనియస్, బాలికల వసతి గృహ వార్డెన్స్ డాక్టర్ పి. సభిత, డాక్టర్ నాగసుధ, డాక్టర్, స్వాతి, డాక్టర్ ఆర్. లక్ష్మి, కేర్ టెకర్స్, రేణుక, మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహాన్ని అకస్మికంగా తనిఖీ : ఎమ్మార్వో నరేందర్



**ధరూర్ సూర్యన్యూస్:** మండల పరిధిలోని ఉప్పేర్ ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసిన ఎమ్మార్వో నరేందర్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి. భోజనానికి సంబంధించినటువంటి పలు రికార్డులను పరిశీలించి నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని వడ్డించాలని హాస్టల్ వార్డెన్ కు తెలియజేశారు. ఎమ్మార్వో మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని వడ్డించడంతోపాటు బియ్యం నాణ్యత వంట విధానం కిచెన్ శుభ్రత తాగునీటి సదుపాయంలో సక్రమంగా నిర్వహించాలన్నారు వంట పాత్రలు శుభ్రంగా కడిగి వంటలు చేయాలన్నారు భోజనములో నాణ్యత లోపిస్తే సహించేది లేదన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలే అని అన్నారు. భోజనాన్ని రుచికరంగా శుభ్రంగా, నాణ్యత తో వండాలని వంట వారికి ఆదేశించడం జరిగింది. ఆహార నాణ్యత పై సిబ్బందికి సూచనలు ఇచ్చారు. అలాగే పిల్లల విద్యా సామర్థ్యాలను వారిని చదివించడం ద్వారా తెలుసుకున్నారు దేశ భవిష్యత్తు పిల్లలపైనే ఆధారపడి ఉంటుందని వారి అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. విద్యార్థుల బోధన సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా ముచ్చటించి అక్కడ కల్పిస్తున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులు చదువుపై ఆసక్తిని పెంపొందించేందుకు ఉపాధ్యాయులు మరింత సృజనాత్మకంగా బోధించాలన్నారు. విద్యతో పాటు పిల్లలకు నైతిక విలువలను సామాజిక అవగాహన మరియు ఆత్మవిశ్వాసం పొందించాలన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చర్యలు తప్పవు

### - డిఎంహెచ్‌ఓ డాక్టర్ కె, రవికుమార్



**కల్వకుర్తి సూర్యన్యూస్:** గర్భవతులకు స్కానింగ్ పరీక్షలు నిర్వహించి అమ్మాయా, అబ్బాయా అని చెప్పినచో స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు, వైద్యులపై చర్యలు తప్పవని నాగర్ కర్నూల్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె, రవికుమార్ హెచ్చరించారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని ప్రైవేటు స్కానింగ్ సెంటర్స్, ఆసుపత్రులను డిఎంహెచ్ఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక యుగంలో కూడా అమ్మాయిలపై వివక్ష వలన కొందరు స్కానింగ్ ద్వారా లింగ నిర్ధారణ పరీక్షలు చేసుకుని అబార్షన్స్ చేయించుకోవడం వలన జిల్లాలో 1000 మంది అబ్బాయిలకు 894 అమ్మాయిలకు జన్మనిస్తున్నారని, దీనివలన లింగనిష్పత్తిలో చాలా వ్యత్యాసం ఏర్పడుతుందని అన్నారు. ప్రస్తుతం అమ్మాయిలు అబ్బాయిలతో సమానంగా పోటీపడుతూ అన్ని రంగాలలో రాణిస్తున్నారని తెలిపారు. అమ్మాయిలపై వివక్ష తగదని డి ఎం హెచ్ ఓ అన్నారు. కాగా ప్రైవేటు స్కానింగ్ సెంటర్స్ లో నిర్వహిస్తున్న స్కానింగ్ పరీక్షలు, రికార్డులు, ఫామ్ ఎఫ్ లను పరిశీలించారు. లింగ నిర్ధారణ నిషేధ చట్టం బోర్డులను తప్పనిసరిగా స్కానింగ్ సెంటర్ లలో ప్రదర్శించాలని నిర్వాహకు సూచించారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేసినవారికి, చేయించుకున్న వారికి, ప్రోత్సహించిన వారికి మూడు సంవత్సరాల జైలు, రూ. 50 వేలు జరిమానా విధించబడుతుందని తెలిపారు. స్కానింగ్‌సెంటర్లను నిబంధనల ప్రకారం నిర్వహించడంతోపాటు ధరల పట్టికను ప్రదర్శించాలని నిర్వాహకులకు డిఎంహెచ్ఓ రవికుమార్ సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట ప్రోగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మణ్, జిల్లా మాస్ మీడియా అధికారి రాజగోపాల చారి, క్లస్టర్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## క్రమశిక్షణయే కార్యసాధనకు మూలం

### - కోడేరు జూనియర్ కళాశాలలో ప్రేరణ తరగతుల నిర్వహణ
### - సక్సెస్ రావాలంటే నిరంతర కృషి అవసరం
### - డాక్టర్ రవీంద్రనాథ్ ఐపీఎస్ రిటైర్డ్ డిజిపి



**కోడేరు, సూర్యన్యూస్:** క్రమశిక్షణతో, నిరంతర కృషితో ఉన్నత లక్ష్యాలు చేరుకొని జీవితంలో సక్సెస్ అవుతారని డాక్టర్ రవీంద్రనాథ్ ఐపీఎస్ రిటైర్డ్ డిజిపి (కర్ణాటక క్యాడర్) అన్నారు. శుక్రవారం కోడేరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ భగవేని నరసింహులు అధ్యక్షతన విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించారు. విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ప్రముఖ మాజీ మంత్రివర్యులు జొన్నల బొగుడవాసి కీర్తిశేషులు పుట్టపాగ మహేంద్ర నాథ్ కుమారుడు రిటైర్డ్ డిజిపి డాక్టర్ పుట్టపాగ రవీంద్రనాథ్ ఐపీఎస్ కోడేరు ప్రభుత్వజూనియర్ కళాశాలలోని విద్యార్థులకు ప్రేరణతరగతులు నిర్వహించి మోటివేషనల్ క్లాస్ కొనసాగించారు. మొదటగా జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ జీవితంలో ఇంటర్ విద్య చాలా విశిష్టమైనదని, ఈ దశ నుండే జీవితంలో స్థిరపడే స్థితికి పునాది పడుతుందని తెలిపారు. ప్రతిఒక్కరు సక్సెస్ను తలంపులోనికి తెచ్చుకొని సమయానుకూలంగా ఉన్న అవకాశాలను, సదుపాయాలను వాడుకొని జీవితంలో ఎదగాలని సూచించారు. అందుకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మా గాంధీ, జ్యోతిరావు పూలే, మహేంద్ర నాథ్ జీవిత ఘట్టాలలోని ప్రధాన అంశాలను ఉదహరిస్తూ నేటి యువత ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగాలని అన్నారు. ఈ ప్రాంతంలో కీర్తిశేషులు పుట్టపాగ మహేంద్రనాథ్ గాంధీ మార్గంలో దళితులకు దేవాలయ ప్రవేశాలు, భూమిలేని నిరుపేదలకు భూమిని ఇప్పించడం, సాధారణ విద్య మరియు సాంకేతిక విద్యలకై జాతీయ ఉన్నత పాఠశాల మరియు నేషనల్ ఐటిఐ ని నెలకొల్పారని,అదంతా సక్సెస్ కొరకు సంకల్ప బలంతో కృషి చేయడం వలన సాధ్యమైందని చెప్పారు. నేడు విద్యార్థులు కూడా సక్సెస్ను సాధించాలంటే ప్రభుత్వం కల్పించే అన్ని వసతులను వాడుకొని, ప్రముఖుల నుండి చేయూతను తీసుకొని జీవితంలో స్థిరపడాలన్నారు. అందులో భాగంగా ఈ ప్రాంతపు విద్యార్థులు ఏ సహాయము కోరిన తన శక్తి వంచన లేకుండా ఐక్యత సమాజ సంస్థ ఏర్పాటు చేశామని ఆ సంస్థ ద్వారా సహాయం చేస్తానన్నారు. తన అమ్మమ్మ స్వగ్రామం కోడేరు అని చిన్ననాటి స్మృతులను నెమరు వేసుకున్నారు. తర్వాత విద్యార్థులతో ఇంటరాక్షన్ సెషన్ నిర్వహించారు. బైపీసీ మొదటి సంవత్సరము చదువుతున్న విద్యార్థిని ఐశ్వర్య "మీరు ఉస్మానియా యూనివర్సిటీలో డాక్టరేట్ చేసిన పిదప ఐపీఎస్ చేయాలని ఎందుకు అనిపించింది" అని ప్రశ్నించగా ఆయన సమాధానం ఇస్తూ జీవితంలో ఎప్పుడు విద్యా గమనాన్ని ఆపవద్దని డాక్టర్ గా నా సేవలు కొంత పరిమితి వరకే ఉంటాయని, బడుగు బలహీన వర్గాలకు సేవలు అందాలంటే యూనియన్ పబ్లిక్ సర్వీస్ ద్వారా 100% సేవలు అందించవచ్చునని, ఐపీఎస్ ఆఫీసర్ కావాలనే ఆకాంక్షతో ఐపీఎస్ సాధించారన్నారు. కాగా మొదటగా ఆయన విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. విద్యార్థులు ఆయన మోటివేషనల్ స్పీచ్ కు స్పందించి అభినందనలు తెలిపారు. తర్వాత కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు సిబ్బంది ఆయనను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ భగవేని నరసింహులు, బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

# ఏళ్ల నాటి వరద కాలువ సమస్యకు పరిష్కారం

### - ప్రజల ఆరోగ్యమే మా తొలి ప్రాధాన్యం.సర్పంచ్ బెట్టరి రేణుక నాగరాజు






**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** గ్రామ ప్రజలు ఎన్నాళ్లుగానో ఎదుర్కొంటున్న పారిశుద్ధ్య సమస్యలకు గ్రామ సర్పంచ్ బెట్టరి రేణుక నాగరాజు స్పష్టమైన పరిష్కారం చూపారు. మండల కేంద్రంలోని వడ్లోని కుంట వరద కాలువల్లో గత ఏడు సంవత్సరాలుగా పేరుకుపోయిన చెత్త, పూడిక కారణంగా దుర్వాసన, దోమల బెడద తీవ్రంగా ఉండటంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితిని స్వయంగా గమనించిన సర్పంచ్ తక్షణమే స్పందించి పూడికతీత పనులు చేపట్టించి కాలువలను పూర్తిగా శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బెట్టరి రేణుక నాగరాజు మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్యమే మా తొలి ప్రాధాన్యం. పారిశుద్ధ్యం బాగుంటేనే గ్రామం బాగుంటుంది. ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన మేము ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుండాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. ఇందిరమ్మ కాలనీ నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు ఉన్న వరద కాలువలను పూర్తిగా శుభ్రం చేసి మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతున్నాం అని తెలిపారు. వర్షాకాలంలో కాలువల్లో చెత్త, వ్యర్థాలు వేయవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పారిశుద్ధ్యం ఒక్కరితో సాధ్యం కాదు. ప్రజల సహకారం చాలా అవసరం. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. గ్రామంలో ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకువస్తే వెంటనే స్పందించి పరిష్కరిస్తాను అని భరోసా ఇచ్చారు. వరద కాలువలు పూర్తిగా శుభ్రంగా మారడంతో గ్రామంలో దుర్వాసన తగ్గి, దోమల బెడద నుంచి ఉపశమనం లభించిందని గ్రామస్తులు తెలిపారు. వర్షాకాలానికి ముందే చేపట్టిన ఈ చర్యలతో ఇకపై మురుగునీటి సమస్య తలెత్తదని ఆశాభావం వ్యక్తం చేస్తూ ప్రజలు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. పారిశుద్ధ్య సమస్యలకు చొరవ చూపుతూ పరిష్కారం అందిస్తున్న సర్పంచ్ పనితీరుపై గ్రామ ప్రజల నుంచి హర్షాతిరేక స్పందన వ్యక్తమవుతోంది.

## వంకేశ్వరంలో ఘనంగా సైదులు బాగా జాతర





**పదర. సూర్యన్యూస్.** మండలపరిధిలోని వంకేశ్వరం గ్రామంలో గురువారం నాడు పుల్లమ్మ స్వామి ఇంటి నుండి గందోత్సవం తీసిన విషయం తెలిసిందే. అయితే శుక్రవారం నాడు సైదులు బాబా దర్గా గుట్ట వద్ద శుక్రవారం నాడు జాతర నిర్వహించారు. సందర్భంగా భక్తులు ప్రత్యేక ప్రార్థన నిర్వహించి గోధుమపిండి. బెల్లం. ఆవు నెయ్యితో చేసిన రొట్టెలు మాలిజ స్వామికి సమర్పించి తమ తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా కందూర చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వరుణ్ కుమార్. వెంకటేష్. వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**వంగూరు సూర్య న్యూస్.** మండలంలోని అన్నారం గ్రామం నుంచి మొకురాల గ్రామం వరకు నూతన బీటీ రోడ్డు పనులకు శుక్రవారం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం జాజాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్నయ్య మాతృమూర్తి మరణించిన విషయం తెలుసుకొని ఆకుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మెరుగు గోవర్ధన్ రెడ్డి మండల పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## 13వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థిగా బొడ్డుపల్లి పరుశురాం నామినేషన్ దాఖలు



**సూర్య, వనపర్తిప్రతినిధి:** వనపర్తి పట్టణం 13వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థిగా బొడ్డుపల్లి పరుశురాం మున్సిపాలిలో నామినేషన్ వేశారు. నామినేషన్ వేసే ముందు ఇంట్లో అమ్మ ఆశీర్వాదం తీసుకొని.. కాలనీలో ఉన్న ఆలయంలో పూజలు చేశారు. మాజీ మున్సిపల్ చైర్మెన్.పుట్టపాకల మహేష్, కాలనీవాసులతో కలిసి మహిళలు, కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్ వేశారు.వారి వెంట మాజీ మున్సిపల్ చైర్మెన్. పుట్టపాకల మహేష్, కాంగ్రెస్ నాయకులు అవుల శ్రీనివాసులు,కాగితాల శ్రీనివాసులు, సత్యనారాయణ, ఇంతియాజ్, మధు రెడ్డి, పుట్ట రవి, స్వామి, భరత్, ప్రవీణ్,వినోద, శివ, అనిల్, సమీర్, భాను, వెంకట్, ప్రశాంత్, సాయి, శిదర్ తదితరులు ఉన్నారు.

## కుష్టు వ్యాధి నిర్మూలనకై ప్రతిజ్ఞ : సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి



**కోడేరు, సూర్య న్యూస్:** కుష్టు వ్యాధి ని నిర్మూలించడానికి గ్రామస్తులందరు సహకారం అందించాలని సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి మరియు ఆశ కార్యకర్తలు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ దగ్గర ప్రతిజ్ఞ చేశారు. గాంధీ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో వారు కుష్టు వ్యాధిని నిర్మూలిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కుష్టు వ్యాధి లక్షణాలను గుర్తించిన వెంటనే రోగులకు చికిత్స అందించడానికి ప్రయత్నం చేస్తామని రోగులపట్ల గౌరవంతో ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్‌రెడ్డితో పాటు ఉపసర్పంచ్ మాసయ్య, వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రినీ ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ

**- సిబ్బంది సమయపాలన పాటించడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన రోగులు**

**- సమయపాలన పాటించకపోతే కఠిన చర్యలు**



**ఉప్పునుంతల సూర్యన్యూస్:** ఉప్పునుంతల మండల కేంద్రంలోని ప్రభుత్వ సామూహిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్‌సీ)ను టీపీసీసీ ఉపాధ్యక్షులు, డీసీసీ అధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉప్పునుంతల పర్యటనలో భాగంగా ఆయన ఆసుపత్రిని సందర్శించి వైద్య సేవలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కొంతమంది సిబ్బంది సమయానికి విధులకు హాజరు కావడం లేదని రోగులు తన దృష్టికి తీసుకువచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ విషయంపై సంబంధిత అధికారులను ఆయన తీవ్రంగా నిలదీశారు. ఇటువంటి నిర్లక్ష్య ధోరణి పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ముఖ్య లక్ష్యమని పేర్కొన్న ఎమ్మెల్యే, వైద్యులు, నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య, వైద్య రంగాలకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తున్నారని గుర్తు చేశారు.ఆసుపత్రిలో అన్ని రకాల అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులపై వివరాలు తెలుసుకున్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం జన్మదిన వేడుకలు

**- 2026 సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ**





**కృష్ణ సూర్యన్యూస్:** మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి 63వ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు శివరాజ్ పాటిల్ ఆధ్వర్యంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు మక్తల్ పట్టణంలోని నివాసంలో మాజీ ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల మనసుల్లో స్థానం సంపాదించి అభివృద్ధి పథంలో మక్తల్‌ను ముందుకు నడిపించిన మీ సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో ఉంటూ ప్రజలకు మరిన్ని సేవలు అందించాలన్ని శివరాజ్ పాటిల్,శివప్ప తెలిపారు. అదేవిధంగా 2026 నూతన సంవత్సరం సందర్భంగా సూర్య దినపత్రిక రూపొందించిన సూర్య క్యాలెండర్ ను మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. సమాజంలో అవినీతిని వెలికితీయడంలో పత్రికలు చాలా కీలకమైనవన్ని మాజీ ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై నిక్కచ్చిగా ప్రభుత్వానికి ,సామాన్య ప్రజలకు వారధిలా నిజాలను నిర్భయంగా సూర్యక్షరాలతో ప్రచురించి ప్రజల మన్ననలను పొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు శివరాజ్ పాటిల్, మక్తల్ మాజీ మార్కెట్ వైస్ చైర్మన్, చేగుంట మాజీ సర్పంచ్ వై. శివప్ప ,కుసుమూర్తి సర్పంచ్ మోనేష్, సూర్య రిపోర్టర్ నర్సింహులు, మాజీ కోఆప్షన్ మెంబర్ అబ్దుల్ ఖాదర్,బర్మా రెడ్డి,జిందప్ప, హన్మంతు, సంతోష్, భీమ్, శంకర్ నాయక్, మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కేజీటు పీజీ అమలు చేసే దిశగా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది

**- అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ**





**పదర. సూర్య న్యూస.** ప్రజా పాలన ప్రభుత్వంలోని రెసిడెన్షియల్ పాఠశాలలో కేజీ టు పీజీ అమలు చేసే దిశగా ప్రజాపాలన ప్రభుత్వం దృష్టి పెట్టిందని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణఅన్నారు. అమ్రాబాద్ మండల కేంద్రంలోని పాఠశాలలో శుక్రవారం నాడుబాల్యబాల్యమిత్రుడు ప్రధానోపాధ్యాయులు గోరటి పరశు రాములు పదవి విరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. చిన్ననాటి సంఘటనలు గుర్తుచేసుకొని మళ్లీ పాత రోజులు వస్తే బాగుండేదని అన్నారు. ఈ సందర్భంగా పదవి విరమణ పొందిన పరశురాములను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గ కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాడని ఆయన అన్నారు అనంతరం సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అమ్రాబాద్ మండల అధ్యక్షులు హరి నారాయణ గౌడ్. అమ్రాబాద్ సర్పంచి. చిగుళ్ల కోటయ్య. ఉప సర్పంచ్ రాజారాం గౌడ్ . బాల్ లింగం గౌడ్. ఎంఈఓ బాలకిషన్. పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ మోహన్. లింగం. కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్యకర్తలు. విద్యార్థులు. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం జన్మదిన వేడుకలు



**మక్తల్ సూర్య న్యూస్:** మక్తల్ మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం పట్టణ కేంద్రంలోని తన నివాసంలో పార్టీ శ్రేణులు గజమాల శాలువాతో ఘనంగా నిర్వహించి సన్మానించారు. సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చట్టం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ తన శ్వాస ఉన్నంతవరకు మక్తల్ నియోజకవర్గ ప్రజల మధ్యనే తన జీవితాన్ని గడుపుతానని తెలిపారు నియోజకవర్గ ప్రజలే నాకు తల్లిదండ్రులని వారి సుఖ దుఃఖాలలో భాగస్వామ్యం అయి ఉంటానని తెలిపారు ఈ ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానని తెలిపారు నాకు ఈ ప్రజలు తప్ప మరెవ్వరూ లేరని ఆ ప్రజలే నాకు తల్లిదండ్రులు లాంటివారని తెలిపారు ఇంత పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు అభిమానులు అందరూ తనను సన్మానించి తన అభిమానులను చూపినందుకు ఎల్లప్పుడూ మీకు సేవకుడిగా ఉంటానని తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌పార్టీ అధికార ప్రతినిధి మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి దూది బాలరాజు యాదవ్ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త శ్రీనివాస్ గుప్తా రాజుల ఆశిరెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీధర్ గౌడ్,,మహిపాల్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చిన్న హనుమంతు, రామలింగం,అనుగొండ మాజీ సర్పంచ్ కొత్త కాపు గోవర్ధన్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు అన్వర్ హుస్సేను, మొగిలప్ప, రాములు, శివారెడ్డి, ఈశ్వర్, నరసింహారెడ్డి, అశోక్ కుమార్ గౌడ్, జుట్ల శంకర్, జుట్ల సాగర్, మనన్, బండారి ఆనంద్, జట్లా నర్సింహా, అజ్గర్ అలీ, ఆనందు, ఎలిగండ్లబాల ప్ప,రాజు, అంబ్రేసు, కురువ వినోద్, శివకుమార్, నరసింహులు నాయుడు, మిల్లర్ సురేష్, అభిరామ్, గౌడ్ వన్నకారి, తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి : సీఎంకప్ క్రీడలు ప్రారంభం



**కోయిలకొండ సూర్యన్యూస్:** సమాజంలో విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించినప్పుడే గుర్తింపు ఉంటుందని క్రీడల కన్వీనర్ (ఎంపీడీవో) ధనంజయ గౌడ్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన కోయిలకొండలో జిల్లా పరిషత్ హైస్కూల్‌లో సీఎం కప్ క్రీడలను తాహశీల్దార్ రాజ గణేష్, ఎస్సై తిరుపాజీ, సర్పంచ్ సుజాత ఆనంద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై.విధ్యాసాగర్ గౌడ్ , కోయిల్ కొండ ఉప సర్పంచ్ తిరుపతి గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామీణ స్థాయిలో ఏర్పాటుచేసిన క్రీడలలో విద్యార్థులు ప్రతిభ చాటాలని తెలియజేశారు. గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి క్రీడలకు విద్యార్థులు ఎంపిక కావాలని వారు సూచించారు. అదేవిధంగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, ఎంఈఓ మీన జోద్దీన్, ప్రధానోపాధ్యాయులు అఖిల్ అహ్మద్ ,సర్పంచులు రాజు నాయక్ తండ రాము నాయక్ , మల్కాపూర్ రవి ,మేఘ్యు నాయక్ , మధు ,కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు విక్రమ్ తేజ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రవి నాయక్, రామస్వామి, గౌస్ ,పి శేఖర్, నాగరాజు, రైహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్లకు చిన్నారులను పంపించాలి : సర్పంచ్ రాము నాయక్



**కోయిలకొండ సూర్య న్యూస్:** అంగన్వాడి సెంటర్లకు చిన్నా రులలో పంపించాలని సర్పం చ్ రాము నాయక్ తెలిపారు. శుక్రవారం మండలంలో ఉన్న రాజు నాయక్ గ్రామపంచాయతీలో ఉన్న అంగన్వాడి సెంటర్ ను సందర్శించి అంగన్వాడి సెంటర్‌లో ఉన్న స్టాక్‌రిజిస్టర్‌లను సర్పంచ్ పరిశీలించారు. సర్పంచ్ మాట్లాడుతూ చిన్నారులు అంగన్వాడి సెంటర్లో ఉన్న పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని ఆయన తెలియజేశారు. చిన్నారుల తల్లిదండ్రులు చిన్నారులను అంగన్వాడి సెంటర్లకు పంపించాలని కోరారు. అంగన్వాడీ టీచర్, గిరిజనులు పాల్గొన్నారు.

# పేట మున్సిపాల్టీ పై బీజేపీ జెండాను ఎగురవేద్దం బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి నూర్యన్యూస్:** బిజెపి పార్టీ పెద్దల సహకారం కార్యకర్తల సహకారంతో మున్సిపాలి టీలోని 4వ వార్డు అభ్యర్థినిగా శ్రీమతి శ్వేత సత్య యాదవ్ నామినేషన్ ను హైదరాబాద్ మాజీ మేయర్ బండ కార్తీక రెడ్డి సమక్షంలో వేయడం నామినేషన్ వేసినట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ తెలిపారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ నారాయణపేట పట్టణ ప్రజలు బిజెపి పట్ల సానుకూల దృక్పదాన్ని కలిగి ఉన్నారు కావున నాయకులు కార్యకర్తలు కృత నిశ్చయంతో పనిచేసి పేట బల్దియాపై కాషాయ జెండా ఎగరవేద్దామని పిలుపునిచ్చారు కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పోశాల్ వినోద్ గారు,మాజీ కౌన్సిలర్ నవ్లే జయశ్రీ విజయ్ వార్డు నాయకులు, కార్యకర్తలతో పాల్గొన్నారు.

# ఆత్మకూరు మున్సిపాలిటీలో 103 నామినేషన్ల స్వీకరణ

## - అత్యధికంగా 4,10, వార్డులలో

**ఆత్మకూరు/ సూర్య న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా వివిధ వార్డులకు గత మూడు రోజులుగా నామినేషన్ల స్వీకరణ కొనసాగుతున్నది. గురువారం నాటికి 103 నామినేషన్లు వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్, రిటర్నింగ్ అధికారులు తెలిపారు. ఒకటో వార్డుకు 10, రెండవ వార్డ్ కు 8, మూడవ వార్డుకు 6, నాల్గవ వార్డుకు 10, ఐదవ వార్డుకు 14, ఆరవ వార్డుకు 10, ఏడవ వార్డుకు 11, ఎనిమిదవ వార్డుకు 12, తొమ్మిదవ వార్డుకు 8, పదవ వార్డుకు 14 మొత్తం 13 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. నేడు స్క్రూ టి నిర్వహించనున్న అధికారులు.

# ప్రశాంతంగా ముగిసిన నామినేషన్ల పర్వం

## - చివరి రోజు భారీగా తరలివచ్చిన అభ్యర్థులు







**కల్వకుర్తి సూర్య న్యూస్ :** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా చివరి రోజు శుక్రవారం అభ్యర్థులు భారీగా తరలివచ్చి నామినేషన్లు దాఖలు చేశారు. చివరి రోజు 81 నామినేషన్లు దాఖలు చేసినట్లు కమిషనర్ మహమూద్ షేఖ్ తెలిపారు. మొత్తంగా 108 మంది అభ్యర్థులు 152 నామినేషన్లు వేశారు. వారిలో కాంగ్రెస్ పార్టీ నుండి 50, బిజెపి నుండి 39, బిఆర్ఎస్ నుండి 40, ఏఐఎంఐఎం 3, సిపిఐ 1, బీఎస్పీ 1, స్వతంత్రులు 17, ఇతరులు 2 నామినేషన్లు వేసినట్లు కమిషనర్ వెల్లడించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూఎన్నికలు ప్రశాంతవాతావరణంలో పకడ్బందీగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు కమిషనర్ పేర్కొన్నారు. అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమవళిని తప్పనిసరిగా పాటించాలని కమిషనర్ మహమూద్ షేక్ పేర్కొన్నారు.

# పూర్తయిన నామినేషన్ల పర్వం







**కోస్గి సూర్య న్యూస్:** మునిసిపల్ ఎన్నికల రణరంగంలో ప్రధాన పార్టీల అభ్యర్థుల మధ్య పోటీ రసవత్తరంగా కొనసాగే అవకాశం ఉంది. కోస్గి మున్సిపాలిటీలో 16 వార్డులలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రధాన నాయకులు, వారి సతీమణులు పార్టీ బీఫాంలు అందుకుని ఎన్నికల బరిలో తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమయ్యారు. అదేవిధంగా బిఆర్ఎస్, బిజెపి పార్టీకి చెందిన అభ్యర్థులు కూడా ఎన్నికల బరిలో నిలిచి గెలుపు లక్ష్యంగా ముందుకు దూసుకెళ్తున్నారు. నామినేషన్ల ప్రక్రియ శుక్రవారంతో పూర్తి కావడంతో అభ్యర్థులు పార్టీల తరఫున బిఫామ్‌లు తీసుకొనిఎన్నికల రంగంలో సత్తా చాటేందుకు సమాయత్తమవుతున్నారు. ఎన్నికల నామినేషన్ల చివరి రోజు మొత్తం80 నామినేషన్లు దాఖలయ్యాయి. కోస్గి మున్సిపల్ లో 16 వార్డులకు గాను 119 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

# శ్రీ బనద ఎల్లమ్మ దేవి బ్రహ్మోత్సవాలు ప్రారంభం







**కృష్ణ సూర్యన్యూస్:** మండలంలోని కున్సి లో వెలసిన శ్రీ శ్రీ బనద ఎల్లమ్మ దేవి అమ్మవారి 20వ జాతర బ్రహ్మోత్సవాలు ఈనెల 31 శనివారం నుంచి ప్రారంభం కానున్నట్లు ఆలయ పూజారి,కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ముఖ్య అతిథులుగా శ్రీ క్షీరలింగేశ్వర స్వామి చేగుంట, శ్రీ పంచమ సిద్దలింగేశ్వర నేరేడగం, శ్రీఆదిత్య పరశ్రీ స్వామి బిజ్వార్ , దివ్య సాన్నిధ్యంలో సుమారు 5 రోజుల పాటు వైభవంగా జాతర కార్యక్రమాలు నిర్వహిస్తారని అన్నారు. 31 శనివారం అమ్మవారికి గంగాస్నానం, పంచామృతాభిషేకం , ఉత్సవమూర్తి పల్లకి సేవ, కుంకుమార్చన,ప్రత్యేక పూజలు, మధ్యాహ్నం చేతి రాళ్ళు ఎత్తే పోటీలు ఆనంతరం మొదటి,రెండవ బహుమతులు అందజేయనున్నట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. సాయంత్రం 5 గంటల 30 నిమిషాలకు ఉఛ్ఛాయ (ప్రభోత్సవం) , ఫిబ్రవరి 1 ఆదివారం ఉదయం 5 గంటలకు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ పూజ కార్యక్రమాలు, సాయంత్రం 5 గంటల 30 నిమిషాలకు రథోత్సవం , 2 సోమవారం ఉదయం 6-30 గంటలకు అమ్మవారికి అభిషేకం మరియు బిల్వార్చన, 3 మంగళవారం ఉదయం 6 నుండి 7-30 వరకు అభిషేకం కుంకుమార్చన, 4 బుధవారం అభిషేకం, సాయంత్రం 5 గంటలకు కలసారోహణం పల్లకీ సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జాతరకు విచ్చేసి భక్తులకు అనిసౌకర్యాలు కల్పించిన్నట్లు పేర్కొన్నారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించి తీర్థప్రసాదాలు స్వీకరించి దర్శించుకోవాలన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి సమాజానికి ఆదర్శం : మంత్రి వాకిటి శ్రీహరి



**మాగనూర్ సూర్య న్యూస్:** ఉపాధ్యాయ వృత్తి అత్యంత పవిత్రమైనది, సమాజానికి ఆదర్శమని రాష్ట్ర క్రీడా,పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం మాగనూరు మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మురళీధర్ రెడ్డి ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్ని మాట్లాడారు. ఉపాధ్యాయవృత్తి విద్యార్థులలో నైతిక విలువలను పెంపొందిస్తూ, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది, దేశనిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. జ్ఞానాన్ని అందించడంతో పాటు, పిల్లలభవిష్యత్తుపై గొప్ప ప్రభావాన్ని చూపే బాధ్యతాయుతమైన ఏకైక వృత్తి అన్నారు. భావి భారత పౌరులను సక్రమ మార్గం లో తీర్చి దిద్దేది ఒక్క ఉపాధ్యాయుడే అని అన్నారు. అబ్దుల్ కలాం చెప్పిన విధంగా కలలు కని వాటిని సాకారం చేసే దిశగా విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించేలా మీ తల రాతను మార్చే శక్తి విద్యా సాధ్యమన్నారు. ప్రైవేటు బడుల కన్నా ప్రభుత్వ బడి లోనే అనేక మౌలిక వసతులతో నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ బడుల్లో చదివిన వారే ఎక్కువగా సివిల్స్ కు ఎంపికవుతున్నారని తెలిపారు. విద్య, జ్ఞానం ఎవ్వరిసొత్తు కాదని , కష్టపడి చదివితే అది అందరి సొంతం అవుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించడం కోసం ప్రభుత్వం స్పోర్ట్స్ పాలసీ తీసుకొచ్చిందని మంత్రి గుర్తు చేశారు. మక్తల్‌లో 230 కోట్లతో 25 ఎకరాలల్లో త్వరలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కూడా ప్రారంభం అవుతుందన్నారు. మక్తల్ నియోజకవర్గాన్ని ఒక విద్యాహబ్‌గా తీర్చిదిద్దుతానన్ని మంత్రి పేర్కొన్నారు. మాగనూరు సర్పంచ్ దండు జనార్ధనమ్మ, స్కూల్ చైర్మన్ ఇందిరమ్మ, పాఠశాల ఉపాధ్యాయుల బృందం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద్ గౌడ్, విద్యార్థులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అందరు అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై వెంకటేశ్వర్ గౌడ్



**లింగాల,సూర్య న్యూస్:** సైబర్ నేరాల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్సై వెంకటేశ్వర్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఎం సి తండాలో సర్పంచ్ నిరంజన్ అధ్యక్షతన సైబర్ నేరాలు అరికట్టడం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాలు పెరిగిన ప్రస్తుత కాలంలో సెల్ఫోన్లో వాడకం పెరిగిందని అన్నారు. ప్రతిదీ సెల్ ఫోన్ నెంబర్ కు లింకు ఉండడంతో సైబర్ నేరగాళ్లు ఏదో లేనిపోని ఆశలు చూపించి సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని గుర్తు చేశారు.ఆపద సమయంలో సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1930కు 100కు గాని ఫోన్ చేసి పోలీస్ ఇతర శాఖల యంత్రాంగం సేవలను పొందాలన్నారు. మహిళలు, చిన్నపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలని అన్నారు. సైబర్ నేరాలను అరికట్టడంలో యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రాము, సర్పంచ్ నిరంజన్, డిప్యూటీ సర్పంచ్ జ్యోతి వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు నిరంజన్, నాను, శక్రు,సీతారాం, పీరు, ఉమ్లా యువకులు వసంత్,సురేష్, రవి, రాజు,లింగం తదితరులు పాల్గొన్నారు.

## యూరియా బుకింగ్ యాప్ ద్వారా రైతులు యూరియా కొనుగోలు చేయాలి

### -మండల వ్యవసాయ అధికారి ఏవో డాకేశ్వర్ గౌడ్



**చిన్నంబావి/ సూర్య మేజర్ న్యూస్ :** చిన్నంబావి మండలం లో రైతులు యూరియా యాప్ బుకింగ్ ద్వారా యూరియా కొనుగోలు చేయాలి. రైతులు ముందస్తుగా యూరియా బ్యాగులను యాప్లు బుక్ చేసుకోవాలి. తనకు దగ్గరలో ఉన్న డీలర్లతోపాటు జిల్లాలో ఎక్కడైనా కొనుగోలు చేసుకునే అవకాశం ఉంటుంది. యాప్ ద్వారా మండలాలలో డీలర్ల వద్ద ఉన్న యూరియా బ్యాగుల సమాచారం తెలుసుకోవచ్చు. మొబైల్ నెంబరు, పట్టా పాస్ బుక్ నెంబర్ సహాయంతో యాప్ లో యూరియా బుక్ చేసుకోవచ్చు. బుక్ చేసుకున్న వెంటనే తన మొబైల్ నెంబర్ కు సమాచారంతోపాటు బుకింగ్ కోడ్ నెంబర్ వస్తుంది. ఆ కోడ్ నెంబరు చెప్పి తన బుక్ చేసుకున్న డీలర్ వద్ద 24 గంటల లోపు యూరియా బ్యాగులు కొనుగోలు చేసుకోవాలి. ఒక ఎకరం వరకు విస్తీర్ణం ఉన్న రైతులకు ఒకేసారి, 5 ఎకరాలు ఉన్న రైతులకి రెండు దఫాలలో వారికి సరిపడా బ్యాగులు అందించబడతాయి. యూరియా కొరకు క్యూలైన్లో వేచి ఉండడం ఉండదు. ఈ యాప్ గురించి గ్రామాలలో రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుంది. ప్రతిఫర్టిలైజర్ షాపుల దగ్గర ఒక వాలంటీరని నియమించడం జరుగుతుంది. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూసుకోవడం జరుగుతుంది. ప్రతి రైతు కూడా సహకరించగలరని వ్యవసాయ శాఖ తరపున కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో ఏవో డాకేశ్వర్ గౌడ్, ఏఈఓ అరుణ మరియు రైతులు ఫర్టిలైజర్ డీలర్లు పాల్గొన్నారు.

## హాకీయు 17 బాలుర విభాగంలో తెలంగాణ జట్టుకు ఎంపికైన కేతావత్ సంతోష్



**పెద్దమందడి సూర్యన్యూస్:**పెద్దమందడి మండలం అనకాపల్లి తాండకు చెందిన కేతావ త్ సంతోష్ 17 బాలుర విభాగంలో తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎంపిక పోటీల్లో సంతోష్ ప్రతిభ కనబరిచి ఈ అవకాశం దక్కించుకున్నారు గిరిజన ప్రాంతానికి చెందిన క్రీడాకారుడిగా రాష్ట్రస్థాయిలోగుర్తింపు పొందడం గర్వకారణమని గ్రామస్తులు పేర్కొన్నారు సంతోష్కు గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ రాందాస్ నాయక్ బిఎస్ఎఫ్ కానిస్టేబుల్ దేవుళ్ళ నాయక్ గోపాల్ నాయక్ యువజన సంఘం సభ్యులు గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు

## కంట్రోల్ రూమ్ను సందర్శించిన జిల్లా కలెక్టర్

**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్:** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కలెక్టరేట్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ను శుక్రవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సందర్శించారు ఈ సందర్భంగా ఆమె కంట్రోల్ రూమ్ యొక్క పనితీరును పరిశీలించారు. సంబంధిత అధికారులు తో మాట్లాడుతూ ఎప్పటికప్పుడు మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి అధికారులకు అందించాలని అన్నారు. కంట్రోల్ రూమ్కి ఏవీ అయినా ఫిర్యాదుల వచ్చినయ అని ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి సాయిబాబా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ చట్టంపై కేంద్రం కుట్రలు : ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**ఉప్పునుంతల సూర్యన్యూస్:** జాతీయ ఉపాధి హామీ పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ గురువారం ఉప్పునుంతల మండల కేంద్రంలో ఉపాధి హామీ కూలీలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ పేద ప్రజలకు ఉపాధి కల్పించి ఆర్థిక భరోసా అందించాలనే లక్ష్యంతో డాక్టర్ మన్మోహన్ సింగ్ నాయకత్వంలో అప్పటి యూపీఏ ప్రభుత్వం, యూపీఏ చైర్పర్సన్ శ్రీమతి సోనియా గాంధీ చొరవతో 2005లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. ఈ చట్టాన్ని 2006 ఫిబ్రవరి 2 నుంచి అమలు చేశామని తెలిపారు. ఈ పథకం పేదరికం, నిరుద్యోగం, వలసలు తగ్గించడంతో పాటు మహిళ--పురుష వేతన అసమానతలను తగ్గించి అన్ని వర్గాల అభివృద్ధికి దోహదపడిందని అన్నారు. ప్రతి గ్రామీణ కుటుంబానికి సంవత్సరానికి 100 రోజుల ఉపాధి కల్పించి కనీస వేతనం అందించడం ఈ చట్టం ప్రధాన లక్ష్యమని వివరించారు. గత 20 సంవత్సరాలుగా రాష్ట్రంలో సుమారు 90 శాతం మంది ఈ పథకం ద్వారా లబ్ధి పొందారని, అందులో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలు ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. ఉపాధి పొందిన వారిలో 62 శాతం మహిళలే ఉండటం ఈ పథకం సామాజిక ప్రాధాన్యతను చాటుతుందన్నారు. దళితులు, గిరిజనులు, దివ్యాంగులు, చెంచులు వంటి అత్యంత వెనుకబడిన వర్గాలు ఈ పథకం ద్వారా ఎక్కువగా లబ్ధి పొందాయని పేర్కొన్నారు. 2005లో రోజుకు రూ.100తో ప్రారంభమైన ఉపాధి కూలీ ప్రస్తుతం రూ.200 వరకు మాత్రమే పెరిగిందని, ఇప్పటి పరిస్థితుల్లో కనీసం రూ.400 వేతనం చెల్లించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ప్రస్తుతం ప్రవేశపెట్టిన "వికసిత్ భారత్ – రోజ్‌గార్ మరియు అజీవిక మిషన్ గ్రామీణ్ చట్టాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరారు. ఈ కొత్త చట్టం ద్వారా ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించి నిర్వీర్యం చేయాలనే ఉద్దేశం కేంద్ర ప్రభుత్వానికి ఉందని ఆరోపించారు. భారతదేశ ఆత్మ గ్రామాల్లో ఉందని విశ్వసించిన మహాత్మా గాంధీ గారి పేరును ఈ పథకం నుంచి తొలగించడం బాధాకరమని, ఇది కార్పొరేట్లకు అనుకూలంగా మోడీ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయమని విమర్శించారు. రైతు వ్యతిరేక చట్టాల మాదిరిగానే ఈ చట్టాన్ని కూడా వెనక్కి తీసుకునే వరకు ఉద్యమాన్ని కొనసాగించాలని కూలీలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా ఉపాధి హామీ కోఆర్డినేటర్ చత్రు నాయక్, మండల అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి, మాజీ ఎంపీపీ అరుణ నరసింహారెడ్డి, కాశన్న యాదవ్, కుంద మల్లికార్జున్, గ్రామ సర్పంచ్ చింతగాల శ్రీనివాసులు, యువజన కాంగ్రెస్ నాయకులు శేఖర్ గౌడ్, బీసీ సంఘాల నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 12న జరిగే సార్వతీక సమ్మెను జయప్రదం చేయండి

### - సీఐటీయూ పట్టణ కార్యదర్శి బి.రాములు



**అచ్చంపేట సూర్య న్యూస్ :** ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వతీక సమ్మెను జయప్రదం చేయాలని అనుమతి కోరుతూ అచ్చంపేట మున్సిపాలిటీ శానిటర్ ఇన్స్పెక్టర్ గణేష్ కి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సిఐటియు ఆధ్వర్యంలో వారికి అందించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు టౌన్ కార్యదర్శి బి రాములు సిపిఎం మండల కార్యదర్శి వర్దశీ సైదులు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులకు రైతులకు ప్రజల కు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికుల పైన ప్రజల పైన పని భారం మోపే విధంగా కుట్ర చేస్తుందని వారు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని మరియు కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ విధానం రద్దుచేసి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని వారు కోరారు. ఉద్యోగ భద్రత కల్పించి ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ శాఖలో వివిధ భాగాల్లో పని చేస్తున్న కార్మికులను దృష్టిలో పెట్టుకొని ప్రమోషన్స్ ఇవ్వాలని కోరారు కార్మికులు మరణిస్తే దహన సంస్కరణలకు 30 వేల రూపాయలు చెల్లించి కార్మికులకు ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. కార్మికుడు చనిపోతే వారి కుటుంబంలో మరొకరికి అవకాశం కల్పించాలని కోరారు. మున్సిపాలిటీలో పనిచేసే కార్మికులకి ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇంటి జాగాలు, కేటాయించి వారి సంక్షేమం కోసం పాటుపడాలని కోరారు. పెరుగుతున్న పట్టణ విస్తరణ అనుకూలంగా కార్మికులతో పాటు అదనపు కార్మికులను కూడా నియమించాలని కోరారు పురపాలకలో పనిచేసే కార్మికులకు హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులు మంజూరు చేయాలని మరియు ఆదివారము మరియు పండుగ దినము రోజున సెలవులు మంజూరు చేయాలని కోరారు. మున్సిపాలిటీ సిబ్బంది నాగమ్మ బాలమ్మ, వెంకటయ్య, తిరుపతయ్య ప్రవీణ్, దామోదర్, శంకర్, నవీన్, బాలకృష్ణ, రాజు, మల్లమ్మ, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## పౌరహక్కుల దినోత్సవం



**చిన్నంబావి/ సూర్య మేజర్‌న్యూస్:** లక్ష్మీపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం లో శుక్రవారం ఉదయం పౌరహక్కుల దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ–ఈనాడు సభ్య సమాజం చాలా మారింది. అందుకు అనుగుణంగా కుల,మత బేధాలు లేకుండా అందరూ కలసి,మెలసి జీవించాలని అన్నారు. ఇప్పటికి ఇంకా ఎవరైనా అంటరానితనం పాటించి కులం పేరుతో దూషించిన,పవిత్ర దేవాలయశిలోకి ప్రవేశం నిషేదించిన,హోటల్లలో రెండు గ్లాసుల పద్దతి పాటించిన మాకు పిర్యాదు చేస్తే పోలీస్ అధికారులతో కలిసి తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. అదేవిధంగా మన మండలం లోని కొప్పునూర్ ఎస్సీ బాలుర వసతిగృహం గతంలో ఒకటి,రెండు సార్లు ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. మెనూ ప్రకారం భోజనం పెడుతూ,ఎలాంటి పిర్యాదులు లేకుండా నడపడం గర్వకారణం. అందుకే,మీ పిల్లలు ఎవరైనా ఉంటే,వచ్చే విద్యా సంవత్సరంలో కొప్పునూర్ ఎస్సీ బాలుర వసతి గృహంలో చేర్పించాలని సూచించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ కుల, మత బేధాలు లేకుండా అందరం కలసి, మెలసి ఉన్నప్పుడే గ్రామ అభివృద్ధి సాధ్యమన్నారు. చివరగా కొప్పునూర్ ఇంచార్జి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ తహసీల్దార్, ఎంపీడీఓ యువ రక్తంతో వచ్చి ఈ సమాజానికి చేతనైనశీత ఏదో మంచి కార్యక్రమం చేయాలని వచ్చారు. మీకు ఏ పని కావాలన్న. వారి సలహా తీసుకొని అభివృద్ధి సాధించాలి. అంటరానితనం ఎవరైనా పాటిస్తే వారిని,పోలీస్ అధికారులను సంప్రదించి మీ ఇబ్బందులను తొలగించుకోవాలని అన్నారు. అనంతరం పోలీస్ శాఖ సిబ్బంది, మెడికల్ సిబ్బంది షెడ్యూల్డ్ కులాల ప్రజలకు, హాస్టల్ విద్యార్థులకు. తాము చేస్తున్న సేవలు వివరించారు. ఈ కార్యక్రమలో తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ, కొప్పునూర్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి,పోలీస్ శాఖ సిబ్బంది, మెడికల్ సిబ్బంది, రెవిన్యూ, పంచాయతీ రాజ్ సిబ్బంది, సర్పంచ్, షెడ్యూల్డ్ కులాల ప్రజలు, తదితరులు హాజరయ్యారు.

## బీసీలను మోసం చేయడంలో అన్ని రాజకీయ పార్టీల ఎజెండా ఒక్కటే

### - బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్



**మక్తల్ సూర్య న్యూస్ :** బీసీలను మోసం చేయడంలో అన్ని రాజకీయ పార్టీల ఎజెండా ఒక్కటేనని బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బురుగుపల్లి కృష్ణ యాదవ్ అన్నారు. పట్టణ కేంద్రంలోని నేతాజీనగర్‌లోవాకిటి శ్రీనివాస్ ముదిరాజ్ స్వగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీసీ జాగృతి సేన రాష్ట్రఅధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ జెండాలు వేరైనా బీసీలను రాజకీయంగా అణచి వేయడంలో ఒకే ఏజెండా అమలు చేస్తున్నాయని, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలచేస్తామని నమ్మించి ఎన్నికలలో బీసీలఓట్లతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మున్సిపల్ ఎన్నికలలో 17 శాతంలోపే బీసీలకు రిజర్వేషన్‌లు అమలు చేసి ఎన్నికలకు వెళ్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలను మరో మారు దగా చేశారని, ఓట్ల కోసం బీసీ జపంచేసే, విపక్ష పార్టీలు బీసీ రిజర్వేషన్ల పెంపుకోసం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచకుండా లోపాయికారిగా సహకరిస్తున్నాయని మండిపడ్డారు. 42 శాతం రిజర్వేషన్ల హామీని అమలు చేయకపోయినా సర్పంచ్ ఎన్నికలలో జనరల్ స్థానాలను కైవసం చేసుకొని బీసీ లు అన్ని రాజకీయ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. మున్సిపల్, నగర పాలక సంస్థల ఎన్నికలలో కూడా బీసీలు జనరల్ స్థానాలను కైవసం చేసుకుని రాష్ట్ర ప్రభుత్వానికి తగినబుద్ధి చెప్పాలని బీసీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అసెంబ్లీ, లోక్ సభ సీట్ల డీ లిమిటేషన్ ముందే కేంద్ర ప్రభుత్వం బీసీలకు చట్టసభలలో రిజర్వేషన్లు కల్పించాలని లేనియెడల వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పడానికి బీసీలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ జాగృతి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్ యాదవ్, వాకిటి శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ విద్యార్థి సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అరవింద్ స్వామి,సిరిపే వెంకటేష్ ముదిరాజ్, సునీల్ యాదవ్, నరేందర్, నవీన్ యాదవ్, రాము, తదితరులు పాల్గొన్నారు

## జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా ప్రతిజ్ఞ



కోడేరు, సూర్యన్యూస్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఉదయం అసెంబ్లీ ప్రేయర్ సమయంలో జాతీయ రోడ్డు భద్రత నియమ నిబంధనలు, రక్షణ చర్యలు, ట్రాఫిక్ సిగ్నల్స్, వాహనాల కండిషన్, డ్రైవింగ్, వీక్లీ, మంత్లీ మెయిన్టెనెన్స్ లపై మరియు ముఖ్యముగా డ్రైవింగ్ లైసెన్స్ పొందే వయసు, లైసెన్స్ పొందు విధానము పై కళాశాల ప్రిన్సిపాల్ భగవేని నరసింహులు అవగాహన కల్పించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ ఆదేశానుసారము కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు రోడ్డు భద్రతా నియమములు రక్షణ కొరకై ప్రతిజ్ఞ చేశారు. కళాశాల అధ్యాపకులు శ్రీమతి పద్మావతమ్మ, శ్రీధర్ బాబు, వెంకట్ దాస్, ప్రవీణ్ కుమార్, రమేష్ నాయక్, రవి నాయక్, బొజ్యా నాయక్, రఫిక్ పాష, నాగుల్ మీరా, వెంకన్న, రాముడు, కళాశాల జూనియర్ అసిస్టెంట్ వంశీకృష్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి నివారణ దినోత్సవంపై ఇప్పలపల్లిలో ప్రతిజ్ఞ



పదర. సూర్యన్యూస్ : పదర మండల పరిధిలోని ఇప్పలపల్లి గ్రామంలో శుక్రవారం నాడు గ్రామ సర్పంచ్ రాథ్లావత్ గేమ నాయక్. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కుష్టు వ్యాధి నివారణ దినోత్సవం పై కుష్టి వ్యాధి నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించి అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సాలమ్మ. మాజీ సర్పంచ్ బి క్యాతాపుర్య. సామాజిక కార్యకర్త సేవ్య. ఏఎన్ఎం సరోజ. ఆశా కార్యకర్తలు. వైద్య ఆరోగ్య సిబ్బంది గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## కుష్టు వ్యాధి గుర్తింపు పై అవగాహన



కల్వకుర్తి సూర్య న్యూస్ : కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కల్వకుర్తి ఆధ్వర్యంలో కుష్టు వ్యాధి గుర్తింపు పై శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో విద్యార్థుల చే ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ భీమా నాయక్ మాట్లాడుతూ కుష్టి వ్యాధి గుర్తింపుకు సంబంధించిన అంశాలపై మాట్లాడి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం కుష్టి వ్యాధి రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిపిఎంఓలు సుకుమార్ రెడ్డి, మధుమోహన్, చంద్రశేఖర్, ఆజాద్ , వెంకటయ్య, పర్వతాలు , పర్యవేక్షకులు ప్రమోద్, శారమ్మ, ఏ ఎన్ ఎం, ఆశా కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## విద్యా హక్కు చట్టం అమలు చేయాలి : బహుజన ప్రజాశక్తి జిల్లా ఇన్‌చార్జి ఇటిక్యాల రాణి



పెద్దకొత్తపల్లి. సూర్యన్యూస్: బహుజన ప్రజాశక్తి ఆధ్వర్యంలో శుక్రవారం పెద్దకొత్తపల్లి ఎస్సైసతీష్‌ని ఘనంగా సన్మానించారు. నాగర్‌కర్నూల్ జిల్లా బహుజన ప్రజాశక్తి ఇన్‌చార్జి ఇటిక్యాల రాణి, నాగర్‌కర్నూల్ కో ఇన్‌చార్జి జోగు జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించబడింది.ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి ఇటిక్యాల రాణి మాట్లాడుతూ ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి రాజ్యాంగం అమలులోకి వచ్చి దాదాపు 80 సంవత్సరాలు గడుస్తున్నా, అనేక రాజకీయ పార్టీలు వచ్చి పోయినా, కొత్త రాజకీయాలు పుట్టుకొస్తున్నా విద్యా హక్కు చట్టం మాత్రం పూర్తిస్థాయిలో అమలుకావడం లేదు. ఇది ఎంతో దురదృష్టకరం. విద్య ప్రతి బిడ్డకు మౌలిక హక్కు, కానీ ఆ హక్కు ఇప్పటికీ కాగితాలకే పరిమితమై ఉంది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో బహుజన ప్రజాశక్తి తరఫున ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేస్తున్నాము అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఇన్‌చార్జి మధుర మీనాక్షి, మంతటి గోపితో పాటు బహుజన ప్రజాశక్తి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన రాష్ట్ర ఎన్నికల అధికారిణి



కోస్గి సూర్య న్యూస్: కోస్గి పురపాలక సంఘం ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని రాష్ట్ర జనరల్ అబ్జర్వర్ సీత లక్ష్మీ పరిశీలించారు. నామినేషన్ కేంద్రంలోని అన్ని వార్డులకు వేయనున్న నామినేషన్ సెంటర్ల ఎన్నికల అధికారులతో మాట్లాడారు. ఎన్నికల నియమావళిని ఎవరు అతిక్రమించిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈసంద ర్భంగా మున్సిపల్ కమిషనర్ నాగరాజు,ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## పురపాలక ఎన్నికలపై అడిషనల్ డీజీ మల్టీజోన్-2 సమీక్ష ఎస్పీలకు కీలక ఆదేశాలు



గద్వాల సూర్యన్యూస్: పురపాలక ఎన్నికలను శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అడిషనల్ డీజీ, డి.ఎస్. చౌహాన్, ఐపిఎస్., మల్టీజోన్– శుక్రవారం అన్ని జిల్లాల ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ (విసి) ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పురపాలక ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణపై పలు కీలక సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. నామినేషన్లు, ప్రచారం, పోలింగ్ మరియు కౌంటింగ్ దశల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అక్రమ మద్యం, నగదు పంపిణీపై కఠిన నిఘా కొనసాగించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు విషయంలో ఎక్కడా సడలింపు ఉండరాదని స్పష్టం చేస్తూ, ప్రతి జిల్లాలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రజల విశ్వాసాన్ని కాపాడాలని ఎస్పీలకు సూచించారు. ఈ సందర్భంగా జోగులాంబ గద్వాల్ జిల్లా ఎస్పీ టి శ్రీనివాసరావు, ఐపిఎస్. మాట్లాడుతూ పురపాలక ఎన్నికల సందర్భంగా ఇప్పటి వరకు తీసుకున్న చర్యల గురించి అడిషనల్ డీజీ, మల్టీ జోన్-౹౹ కి వివరించారు. అలాగే ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యే వరకు ఎలాంటి సంఘటనలకు తావివ్వకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ తో పాటు అదనపు. ఎస్పీ కె. శంకర్, ఎలక్షన్స్ సెల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, ఎస్సై కె.టి.మల్లేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## చెక్‌డాంలో గుర్తు తెలియని శవం లభ్యం



గోపాలపేట సూర్య : మండల పరిధిలోని బుద్దారం గండి చెక్ డాం లో గుర్తు తెలియని శవం లభ్యమైనట్లు ఎస్సై జగన్మోహన్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి చెక్ డాం లో వంటిపైన నీలం రంగు డ్రాయర్ ఉండి నీటిలో ఉండగా సమాచారం అందడంతో వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి నీటిలో ఉన్న వ్యక్తిని బయటకు తీసి వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు ఫోటోలు కనిపిస్తున్న వ్యక్తి యొక్క బంధువులు కానీ మిత్రులు కానీ ఎవరైనా తెలిసిన గోపాల్పేట పోలీస్ స్టేషన్లకు ఫోన్ చేయాలని ఫోన్ నెంబర్లు 8712670614, 8712670073 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ తెలిపారు

## జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో గాంధీ వర్ధంతి



మహబూబ్‌నగర్, సూర్య ప్రతినిధి: జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మహాత్మాగాంధీ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ ఆశయ సాధనకు అందరం పునరంకితం కావాలని అన్నారు. గాంధీజీ సేవలు దేశంలోనే కాకుండా యావత్ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచాయని అన్నారు. ఆయన చూపిన అహింసా మార్గాలే రానున్న తరాలకు మార్గదర్శకం కావాలని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత, సీనియర్ నాయకులు చంద్రకుమార్ గౌడ్, డీసీసీ మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, నాయకులు బెక్కరి మధుసూదన్ రెడ్డి, బాలస్వామి, బ్రహ్మయ్య, సుభాష్ ఖత్రీ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ



కోడేరు, సూర్య న్యూస్: మండల పరిధిలోని జనుంపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ మహిపాల్ రెడ్డి శుక్రవారం మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి 10 లక్షల రూపాయలు మంజూరైనట్లు వారు తెలిపారు. ఉపసర్పంచ్ శ్రీను, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, పిఆర్ ఏఇ మోహన్ నాయక్, శేషన్న గౌడ్, వార్డ్ మెంబర్లు మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

## చోరికి గురైన సెల్ ఫోన్ అందజేత



చారకొండ, సూర్య న్యూస్: మండలంలోని జేపల్లి పంచాయతీ పరిధిలోని నెమలిగుట్టతండా కు చెందిన అరుణ్ కు చెందిన సెల్ ఫోన్ ఇటీవల చోరీకి గురైంది. దీంతో బాధితుడు సీఈఐఆర్ యాప్ లో దరఖాస్తు చేయగా సైబర్ క్రైం వారియర్ ఆంజనేయులు సెల్ ఫోన్ నెంబర్ ట్రేస్ చేసి రికవరీ చేశారు. శుక్రవారం బాధితు డికి పోగొట్టుకున్న సెల్ ఫోన్ అందజేశారు. బాధితుడు సైబర్ క్రైమ్ వారియర్ ఆంజనేయులుకు ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు.

## లారీ ఆటో ఢీకొని ఒకరు మృతి మరొకరికి గాయాలు



మిడ్జిల్ సూర్య న్యూస్: లారీ ఆటో ఎదురెదురుగా ఢీకొని ఒకరు మృతి చెంది మరొకరు గాయపడిన సంఘటన మండలంలోని మల్లాపూర్ గ్రామ శివారులో చోటుచేసుకుంది. బాధితుల కథనం ప్రకారం మండలంలోని మల్లాపూర్ గ్రామ శివారులో మాదారం వైపు నుండి వస్తున్న లారీ బోయిన్పల్లి వైపు నుంచి వెళ్తున్న ఆటో ఎదురెదురుగా ఢీకొనడంతో ఆటోలో ఉన్న మల్లాపూర్ గ్రామానికి చెందిన దాసరి కృష్ణయ్య (65) వద్దే గంగమ్మ (40) తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స నిమిత్తం మహబూబ్నగర్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ దాసరి కృష్ణయ్య మృతి చెందాడు. గంగమ్మను మెరుగైన వైద్య చికిత్సల కొరకు హైదరాబాదులోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.

## సిపిఎం అభ్యర్థులను గెలిపించండి : జిల్లా కార్యదర్శి రాములు



పాలమూరు సూర్య న్యూస్: మహబూబ్ నగర్ కార్పొరేషన్ పరిధిలో పోటీ చేస్తున్న దిగిటిపల్లి నాలుగో డివిజన్ కడియాల మోహన్, పాతపాలమూరు పదో వార్డు ఆది విష్ణువర్ధన్, 32 వ వార్డు వర్ద గాలన్న లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ. రాములు కోరారు. శుక్రవారం ఆపార్టీ అభ్యర్థుల నామినేషన్ సందర్భంగా ఆ పార్టీ కార్యాలయం నుండి మున్సిపల్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న సిపిఎం నాయకులకు ఓటు వేసి గెలిపించాలన్నారు. పట్టణ సమస్యల పై సిపిఎం పోరాటం చేసిందని, ఇండ్లు, ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం పోరాటం చేశామన్నారు. పట్టణంలో అసంఘటిత రంగబజారు హమాలీలు, భవన నిర్మాణ కార్మికులకు ఎలాంటి ఇబ్బంది జరిగినా ముందుండి కృషి చేసిన సిపిఎం నాయకులను ఎన్నికల్లో కార్పొరేటర్లుగా గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు కిల్లె గోపాల్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి, జిల్లా కమిటీ సభ్యులు, చంద్రకాంత్, రాజ్ కుమార్, ప్రశాంత్, సీనియర్ నాయకులు కమర్ అలీ, భరత్, శ్రీనాథ్, రాములు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



గోపాలపేట సూర్య : మండల కేంద్రంలోని రామ్ నగర కాలనీకి చెందిన పెద్ద బాలస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి ఆ కాలనీ యూత్ ఆర్థిక సహాయం కింద పదివేల రూపాయలు అందజేశారు కుటుంబానికి పెద్దదిక్కు మృతి చెందడంతో స్పందించి మానవతా దృక్పథంతో కాలనీవాసులు ఆర్థిక సహాయం అందజేశారు

# పట్టపగలు ఇంట్లో చోరీ : 9 తులాల బంగారు లక్ష రూపాయలు నగదు



**గోపాలపేట సూర్య :** ఇంట్లో ఎవరు లేని సమయంలో పట్ట పగలు ఓ ఇంట్లో 9 తులాల బంగారు లక్ష రూపాయల నగదు చోరీకి గురైన సంఘటన గోపాలపేట మండల కేంద్రంలో చోటు చేసుకున్నది ఎస్సై జగన్మోహన్ తెలిపిన వివరాల మేరకు మండల కేంద్రంలోని రేకుల గడ్డ కాలనీలో గాజుల జమ్ములు అనే వ్యక్తి కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం 11 గంటలకు సమయంలో ఇల్లు తాళం వేసి గేదెల కోసం తన వ్యవసాయ పొలం దగ్గర వేరుశనగ కాయ పొట్టు తీసుకురావడానికి వెళ్లగా గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి బీరువా తాళం పగలగొట్టి అందులో ఉన్న తొమ్మిది తులాల బంగారు లక్ష రూపాయలు నగదు 8 తులాల వెండి దొంగలించారని బాధితు డు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని సంఘటన స్థలానికి వనపర్తి సీఐ రత్నం తో వెళ్లి పరిశీలించామని వెంటనే డాగ్ స్క్వాడ్ క్లూస్ టీమ్ తో పరిశీలించినట్లు ఎస్సై తెలిపారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు

# ఘనంగా గాంధీ మహాత్ముడి వర్ధంతి వేడుకలు



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండలంలోని యన్మన్ గండ్ల గ్రామపంచాయతీ ఆవరణంలో సర్పంచ్ రంజిత్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ హన్మంతు నాయక్,మాజీ సర్పంచ్ హన్మంతు,గోవింద్ నాయక్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫోర్త్ ఎస్టేట్ మీడియాకు జీవ నాడులు జర్నలిస్టులు - సుశృత ఆస్పత్రి ఎండీ డాక్టర్ మధుసూదన్ రెడ్డి



**పాలమూరు సూర్య న్యూస్:** ఫోర్త్ ఎస్టేట్ మీడియాకు జీవనా డులు జర్నలిస్టులు అని సుశ్రుత ప్రజా వైద్యశాల ఎండీ డ ా క ్ట ర ్ ఏ.మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం నగరంలోని వివి కన్వెన్షన్ హాల్లోజరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా నాలుగో మహాసభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. జర్నలిస్టులకు తన వంతు బాధ్యతగా ఉచిత ఆరోగ్య పరీక్షల శిబిరం నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ నాయకులు మెమొంటో అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు వాకిట అశోక్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఛైర్మెన్ సారంగి లక్ష్మీకాంత్, రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, జాతీయ నాయకులు పులిపలుపుల ఆనందం, వ్యవస్థాపక నాయకులు మంగళగిరి యాదగిరి, ఎండీ రఫీ, డాక్టర్ బండి విజయ్ కుమార్, ఏముల నర్సిములు, కుడితాడి బాపూరావు, వల్లాల జగన్, జాతీయ నాయకులు తన్నీరు శ్రీనివాసులు, ఉమా మహేశ్వర రావు, పద్మనాభ రావు, మోయిజ్ ద్దీన్, వర్కింగ్ అధ్యక్షులు గండి టి నర్సింహాలు, మొలకల పల్లి గోపాల్, కమిటీ సభ్యులు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ నుండి గద్వాల్ మున్సిపాలిటీ బరిలో తొలి నామినేషన్



**గద్వాల సూర్య న్యూస్ :** గద్వాల మున్సిపాలికలో జనసేన పార్టీ నుంచి 14 వార్డుకు చెందిన సిందూర బరిలో నిలిచారు. వార్డు అభివృద్ధి పై, సమస్యల పై అవగాహన ఉందన్నారు. శుక్రవారం ఆమె జనసేన పార్టీ తరఫున తన నామినేషన్ దాఖలు చేసి రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఆడబిడ్డగా నాకు ఓటు వేసి గెలిపించగలరని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షులు జమ్మన్నా,రాజ్ కుమార్, కుమార్, ప్రవీణ్, అభి పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా పనిచేయాలి : జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా పనిచేయాలని రహదారులపై ప్రమాదాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు సమర్థవంతమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో శుక్రవారం ఆర్అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్‌తో కలిసి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన రహదారి భద్రత కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. రోడ్ సేఫ్టీ మాసంలో గుర్తించిన ప్రమాద స్థలాలను మిగిలి ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని ఆర్ అండ్ బి, జాతీయ రహదారి శాఖా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ ఇటీవల జిల్లాలో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని, ఈ ప్రమాదాలను నివారించేందుకు వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో చేపడుతున్న భద్రతాపరమైన చర్యలపై మరింత దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్‌లో రోడ్డు ప్రమాదాలు జరగకుండా సమర్థవంతమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. ఇందుకోసం జాయింట్ కమిటీ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించాలని స్పష్టం చేశారు. రోడ్ల పురోగతి పనులు జరుగుతున్న ప్రాంతాలకు కనీసం 500 మీటర్ల దూరం నుంచే సూచిక బోర్డులు, తగిన డైవర్షన్లు ఏర్పాటు చేయాలని, వేగ నియంత్రణకు సంబంధించిన బోర్డులు ప్రదర్శించాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని రాబోయే రోజుల్లో ప్రమాదాలు తగ్గేలా చూడాలన్నారు. దీనికిగాను ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని రోడ్డు ప్రమాదాలు తగ్గేలా చూడాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ప్రతిరోజూ ప్రధాన రహదారులు, జాతీయ రహదారులు, పట్టణాలు–గ్రామీణ ప్రాంతాల్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు చేపడుతున్నామని వెల్లడించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదుచేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రంక్ అండ్‌డ్రైవ్ వల్ల అనేక అమూల్యమైన ప్రాణాలు కోల్పోతున్నామని పేర్కొంటూ, ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ కోరారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, రోడ్డు భద్రత విషయంలో పోలీస్ శాఖ రాజీ పడబోదని, ప్రమాదాల నివారణకు నిరంతరం కఠిన చర్యలు కొనసాగిస్తామని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అమరేందర్, దేవ సహాయం, అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, జిల్లా రవాణాధికారి చిన్న బాలు, డీఈఓ రమేష్ కుమార్, పోలీస్, ఎన్‌హెచ్, వైద్య ఆరోగ్యశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవి కాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలి : కలెక్టర్

**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు, నీటి సమస్యల నివారణకు ఫిబ్రవరి 2వ నుండి ప్రత్యేక డ్రైవ్, చేపట్టాలని నాగర్‌కర్నూల్ జిల్లాలో రాబోయే వేసవి కాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అదనపు కలెక్టర్ దేవ సహాయం, మిషన్ భగీరథ యస్సి జగన్ మోహన్, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో కలిసి జిల్లాలు త్రాగునీటి వేసవి ప్రణాళికపై సమీక్ష సమావేశం నిర్వహించారు. తాగునీటి సరఫరా పై మిషన్ భగీరథ, ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీర్లు, ఎంపీడీఓలు, ఎంపీ ఓలతో సమీక్ష నిర్వహించారు. ముందుగా క్షేత్ర స్థాయిలో తాగునీటి సరఫరా పరిస్థితి గురించి సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న వేసవిలో నాగర్ కర్నూల్ జిల్లాలోని 754 హ్యాబిటేషన్లలోని 209326 కుటుంబాలకు ప్రతిరోజు గ్రామీణ ప్రాంతాల్లో ఒక ఇంటికి 100 లీటర్ల తాగునీరు, పట్టణ ప్రాంతాల్లో ఒక ఇంటికి రోజుకు 150 లీటర్ల తాగునీటిని సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని, జిల్లాలో ఉన్న 1216 ట్యాంకులను శుభ్రం చేసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పని చేస్తూ ప్రస్తుత వేసవిలో ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ నీటి సమస్య రాకుండా నిబద్ధతతో పని చేయాలని సూచించారు. జిల్లా స్థాయి అధికారులు మారుమూల ప్రాంతాలను సైతం సందర్శిస్తూ నీటి సరఫరా తీరుతెన్నుల గురించి వారి ద్వారా క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితిని తెలుసుకోవాలని సూచించారు. ప్రస్తుత వేసవి సీజన్ దృష్ట్యా మున్సిపల్ కమిషనర్లు, మిషన్ భగీరథ, ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులు, ఎంపిడిఓలు సమన్వయంతో, సమిష్టిగా పని చేయాలని అన్నారు. ఫిబ్రవరి 2వ తేదీ లోపు జిల్లాలోని అన్ని గ్రామాల్లో మంచినీటి మరియు పారిశుద్ధ్య కమిటీలను ఏర్పాటు చేసి, నీటి సరఫరా వ్యవస్థను నిశితంగా పరిశీలించాలని సూచించారు. జిల్లాలో ఫిబ్రవరి 2వ తేదీ నుండి 20వ తేదీ వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఆదేశిస్తూ, అన?న మండలాల ఎం.పీ.ఓలు మరియు మిషన్ భగీరథ ఏ.ఈలు మండల స్థాయి బృందాలుగా ఏర్పడి, ఆయా మండలాల్లోని అన్ని గ్రామాల్లో సర్పంచ్‌లు, గ్రామ సెక్రటరీలతో కలిసి ప్రతి వీధిలో పర్యటించాలని తెలిపారు. గ్రామస్థాయిలో ఉన్న తాగునీటి సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని, నీటి కొరత ఏర్పడకుండా చేపడుతున్న చర్యలు ప్రజలకు తెలిసేలా చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఈఈ ఇంట్రా విజయ్ శ్రీ, మిషన్ భగీరథ ఈఈ గ్రీడ్ సుధాకర్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# మూగజీవాలకు ప్రాణారక్ష 1962 పశుసంచార అంబులెన్స్ - జిల్లా మేనేజర్ మెహబూబ్



**రేవల్లి సూర్య న్యూస్ :** వనపర్తి జిల్లాలో రైతుల ఆవశ్యకతలను క్షణాల్లో గుర్తించి, వారి పశువుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు 1962 పశు సంచార అంబులెన్స్ సేవ కీలక పాత్ర పోషిస్తోంది. జీవనోపాధి కోసం పూర్తిగా పశువులపైనే ఆధారపడే కుటుంబాలకు ఈ సేవ నిజమైన ఆశాజ్యోతి. అత్యవసర పరిస్థితుల్లో గ్రామాలకు ప్రత్యక్షంగా వెళ్లి చికిత్స అందించే ఈ మొబైల్ వెటర్నరీ సేవ, అనేక పశువుల ప్రాణాలను రక్షించి, రైతులకు నమ్మకాన్ని కల్పిస్తోందని జిల్లా 1962 పశు సంచార అంబులెన్స్ సేవ మేనేజర్ మెహబూబ్ తెలిపారు.ఈ అంబులెన్సు వల్ల పశువుల సమగ్ర పర్యవేక్షణలో సేవా ప్రమాణాలు మరింత బలపడుతున్నారు. 1962 పశు సంచార అంబులెన్స్ సేవ మరింత వ్యవస్థీకృతంగా, వేగవంతంగా, సమర్థవంతంగా పనిచేసేందుకు అంబులెన్స్ కదలికలు, కేసుల పరిశీలన, స్టాఫ్ సహకారం వలన ప్రతి గ్రామానికి చేరుతూ, ప్రతి కేసు సమయానికి అటెండ్ అవుతూ, జిల్లాలో అన్ని మండలాల్లో సేవలు నిరంతరం అందేలా చరస్తున్నామన్నారు.అలాగే రైతులకు నష్టాలను జీవనాధార సేవ తగ్గిస్తుంది. పశువులలో అనారోగ్యం, ప్రసవ సమస్యలు లేదా అత్యవసర చికిత్స అవసరం వచ్చినప్పుడు 1962 కి కాల్ చేస్తే, అంబులెన్స్ తక్షణమే గ్రామానికి చేరి సేవలు అంది స్తోంది. ఈ వేగవంతమైన స్పందన రైతులు ఎదుర్కొనే ఆర్థిక నష్టాలను గణనీయంగా తగ్గించింది. ఒక పశువును కాపాడటం అంటే ఒక కుటుంబం ఆర్థికంగా దృఢపడినట్లే ఈ భావనతో జిల్లా టీమ్ అంకితభావంతో పనిచేస్తోంది.ఈ వాహనం లో పూర్తిస్థాయి వెటర్నరీ సామగ్రితో వైద్యసేవ అందుతుంది.అంబులెన్స్‌లో అత్యవసర వెటర్నరీ పరికరాలు, శస్త్రచికిత్స కిట్స్, ఇంజెక్షన్లు, ఫస్ట్-ఎయిడ్ మెటీరియల్, ప్రసవ సమస్యల పరిష్కార పరికరాలు అందుబాటులో ఉన్నాయి.వనపర్తి జిల్లాలో 1962 అంబులెన్స్ రోజుకు చాలా కేసులు సగటున నిర్వహిస్తుందని,ముఖ్యంగా రుతుపవన కాలంలో లేదా వ్యాధులు ఎక్కువగా వ్యాపించే సమయంలో ఈ సేవ యొక్క ప్రాముఖ్యత మరింత పెరుగుతోంది. త్వరితగతిన చేరుకుని, ప్రేమతో పశువులను చూసే డాక్టర్లు, స్టాఫ్ వల్ల రైతులు ఈ సేవపై అపారమైన విశ్వాసాన్ని పెంచుకున్నారు. జిల్లాలో పశుసంవర్ధక రంగాన్ని బలోపేతం చేయడంలో 1962 అంబులెన్స్ కీలక శక్తిగా నిలుస్తోంది. పశువులు ఆరోగ్యంగా ఉంటే రైతుల కుటుంబాలు సురక్షితం, ఆర్థికంగా బలంగా ఉంటాయి. ఈ సర్వీసు అందుకు ప్రతిరోజూ శ్రమిస్తోంది.

# గ్రామ చారిత్రక దేవాలయం సందర్శించిన విద్యార్థులు





**కృష్ణ సూర్య న్యూస్ :** మండలంలోని కున్సిలో వెలసిన శ్రీశ్రీ వేణుగోపాల స్వామి దేవాలయాన్ని పాఠశాల ఉపాధ్యాయులు నరేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా ఈ గ్రామంలో సుమారు 700 ఏండ్ల చరిత్ర ఉన్నట్లు స్థానిక చరిత్రక ఆధారాలు ద్వారా దేవాలయ చరిత్ర, సంస్కృతి, విశిష్టత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆనంతరం ఆలయం పరిసరా ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా గతంలో ఈప్రాంతం ప్రాంతీయ రాజ్యాల పరిపాలనలో కీలక కేంద్రంగా ఉన్నట్లు రాతి నిర్మాణాలు, ఆలయాలు, పాత శిథిలాలు తెలియజేస్తున్నాయి. కున్సి గ్రామం ఆధ్యాత్మికంగా, సాంస్కృతికంగా కూడా ముఖ్యమైనది. ఇక్కడ ఉన్నపురాతన దేవాలయాలు, పండుగలు, సంప్రదాయాలు గ్రామ సంస్కృతిని ప్రతిబింబిస్తున్నాయన్నారు. గ్రామ చరిత్రను తెలుసుకోవడానికి పాత నిర్మాణాలు, రాతి గోడలు, స్థానిక కథనాలు ముఖ్య ఆధారాలుగా ఉండటంతో విద్యార్థులు దేవాలయ నిర్మాణాన్ని పరిశీలించి, దేవాలయ చిత్రాన్ని తమ పుస్తకాల్లో గీసుకొని ఆ అనుభవాన్ని జ్ఞాపకంగా నిలుపుకున్నారు. ప్రత్యక్షంగా దేవాలయాన్ని చూసి చరిత్రను తెలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.

## జూనియర్ కళాశాలలో మహాత్మా గాంధీ వర్ధంతి



**కోడేరు, సూర్యన్యూస్:** మహాత్మాగాంధీ 78వ,వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల కోడేరు లో విద్యార్థులు అధ్యాపకులు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు ఏదైనా అహింసా మార్గంలోనే సాధించవచ్చునని కళాశాల ప్రిన్సిపాల్ భగవేని నర్సింహులు అన్నారు. శాంతి, సహనం, సౌభ్రాతృత్వం, లౌకికవాదం, జాతీయత మన ప్రధానలక్ష్యాలుగా ఉండాలని, గాంధీ అవలంబించిన నీతి నియమాలు అహింస భావం అందరికీ ఆదర్శనీయమన్నారు.

## గాంధీజీ వర్ధంతి సందర్భంగా కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రార్ధన : సర్పంచ్ బెట్టరి రేణుక నాగరాజు



**పెద్దకొత్తపల్లి. సూర్యన్యూస్:** మండల కేంద్రంలోని పెద్దకొత్తపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం గాంధీజీ వర్ధంతి సందర్భంగా ఘన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బెట్టరి రేణుక నాగరాజు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుష్టు వ్యాధి ఒక అంటువ్యాధి కాదు, ఇది పూర్తిగా నయం అయ్యే వ్యాధి అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి" అనిఅన్నారు.ఇంకా మాట్లాడుతూ కుటుంబ సభ్యులు, పొరుగువారు వ్యాధి లక్షణాలను తొందరగా గుర్తించి హెల్త్ సిబ్బందికి సమాచారం ఇవ్వాలి. ప్రారంభ దశలోనే చికిత్స తీసుకుంటే కుష్టు వ్యాధి పూర్తిగా నయమవుతుంది. వ్యాధిగ్రస్తులను సమాజం దూరం పెట్టకూడదు. వారికి మన సహకారం, మద్దతు ఎంతో అవసరం అని సూచించారు. ప్రభుత్వం ద్వారా ఉచితంగా అందిస్తున్న చికిత్సా సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని, గ్రామంలో కుష్టు వ్యాధి పూర్తిగా నిర్మూలన కావాలంటే ప్రజలందరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం స్పర్శ సభ్యులు, హెల్త్ సిబ్బంది కలిసి కుష్టు వ్యాధి నిర్మూలన కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ అధికారులు, ఆరోగ్య సిబ్బంది, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గాంధీజీకి ఘన నివాళులు

**అడ్డాకుల సూర్యన్యూస్:** అడ్డాకుల మండలంలో శుక్రవారం జాతిపిత మహాత్మా గాంధీ 78 వ వర్ధంతి వేడుకలను నాయకులు, అధికారులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో గాంధీజీ విగ్రహానికి కాంగ్రెస్, బీఆర్ఎస్, బీ జే పీ పార్టీల నాయకులు కార్యకర్తలు విడివిడిగా పూలమాలలు వేసి ఘనంగానివాళిఅర్పించారు.కార్యక్రమంలోస్థానికనాయకులు పాల్గొన్నారు.

**మిడ్జిల్ సూర్యన్యూస్:** మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు



లర్పించారు. శుక్రవారం జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఎన్నం సత్యనారాయణ గుప్తా ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ ఎడ్ల శంకర్ మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు, అహింస వాది, జాతిపిత మహాత్మా గాంధీ అడుగుజాడల్లో యువత నడుచుకోవాలని సూచించారు. మహాత్ముని యొక్క అహింస, శాంతి, ఓపిక వంటి లక్షణాలను అలవర్చుకొని యువత ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు నరేష్ నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కృష్ణ, నాయకులు నరసింహ, జాహీర్ శ్రీను విజయ్ మూర్తి జహంగీర్, రాఘవేందర్, రమేష్, శివయ్య, భద్రయ్య, లింగం తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా నామినేషన్ల ప్రక్రియ



**మక్తల్ సూర్య న్యూస్** నామినేషన్ల ప్రకియను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని చివరి రోజు నామినేషన్లు అధిక సంఖ్యలో దాఖలయ్యే అవకాశం ఉందని, సాయంత్రం 5 గంటల లోపు కేంద్రంలో ఎంత మంది అభ్యర్థులు ఉన్నా.. టోకెన్ లు ఇచ్చి వారి నుంచి నామినేషన్లు స్వీకరించాలని కలెక్టర్ ఆర్ వో లకు సూచించారు. శుక్రవారం కలెక్టర్ మక్తల్ మున్సిపాలిటీ లో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించి అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు.నామినేషన్లు దాఖలు చేసే అభ్యర్థుల బ్యాంక్ అకౌంట్ నంబర్లు , అఫిడవిట్లు, అవసరమైన ఇతర ధ్రువ పత్రాలు తీసుకుంటున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అక్కడ నామినేషన్లు దాఖలు చేస్తున్న ఒకరిద్దరు అభ్యర్థులతో మాట్లాడిన కలెక్టర్ ఏర్పాట్లు, సౌకర్యాల గురించి వాకబు చేశారు. కేంద్రాలలో వీడియో గ్రఫీ, సీసీ కెమెరాల ఏర్పాటు ను చూశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల లో నేటితో నామినేషన్ల ప్రక్రియ ముగుస్తుందని, శనివారం స్క్రూటినీ నిర్వహించిన తర్వాత ఫిబ్రవరి 1న అప్పీలు అవకాశం, 2న డిస్పోజల్ అప్పీల్స్, 3 న నామినేషన్ల ఉపసంహరణ అదే రోజు పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని, 11 న పోలింగ్, 13న ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఉంటుందని కలెక్టర్ వెల్లడించారు. అలాగే పోస్టల్ బ్యాలెట్ కోసం ఆయా పట్టణాలలో సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలిపారు. అనంతరం మక్తల్ మినీ స్టేడియంలో ఉన్న స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ (ఓట్ల లెక్కింపు)సెంటర్ ను ఆమె తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ సెంటర్ల లో అన్ని ఏర్పాట్లు, అవసరమైన అన్ని వసతులు కల్పించాలని, బారికేడ్ వ్యవస్తను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే ఎన్నికల సామాగ్రి పంపిణీ డిస్ట్రిబ్యూషన్/ రిసెప్షన్ సెంటర్ ను విశాలమైన మిని స్టేడియంలో ఏర్పాటు చేయాలని, ఆయా కేంద్రాల వద్ద భద్రతా పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మక్తల్ మున్సిపల్ ఎన్నికల స్పెషల్ ఆఫీసర్ రాజేందర్ గౌడ్, తహసిల్దార్ సతీష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీ రాములు, సీ.ఐ రామ్ లాల్, మున్సిపల్ కార్యాలయ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నారులకు పోషక ఆహారంతోనేఆరోగ్యం : కనాయపల్లి సర్పంచ్ పి నాగయ్య



**కోయిలకొండ సూర్య న్యూస్** :అంగన్వాడీ కేంద్రాలలో లభించే పోషకాహార పదార్థాలతో చిన్నారి విద్యార్థులు ఆరోగ్యవంతమైన జీవితం గడపవచ్చని కోయిలకొండ మండలంలోని కనాయపల్లి గ్రామ సర్పంచ్ పి నాగయ్య చిన్నారి విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. శుక్రవారం గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన సమావేశానికి సర్పంచ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అంగన్వాడి కేంద్రాలలో పోషక విలువలు గల ఆహారం లభించడం జరుగుతుందని అందుకోసం అంగన్వాడి కేంద్రాలలోనే చిన్నారి విద్యార్థులు సంపూర్ణ భోజనం చేసే విధంగా తల్లులు సహకరించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సర్పంచ్ పి నాగయ్య తల్లులకు సూచించారు. ప్రతి ఒక విద్యార్థి అంగన్వాడి కేంద్రానికి వచ్చి అక్కడే భోజనం చేసే విధంగా తల్లులు చూసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ డి వెంకట్ రాములు, పట్వారి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలు ప్రజ్ఞ, అంగన్వాడీ టీచర్లు పి మొగులమ్మ, జోష్ణ, ఆశా వర్కర్లు కృష్ణమ్మ, ఆయాలు మొగులమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్‌తో గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం




**నవాబుపేట్ సూర్యన్యూస్:** తెలంగాణ ప్రభుత్వం సీఎం కప్ తో గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని మండల సీఎం క్రీడల చైర్మన్ ఎంపీడీవో జయరాం నాయక్ పేర్కొన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల క్రీడా ప్రాంగణంలో మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలకు ముఖ్యఅతిథిగా ఏఎంసీ చైర్మన్ హరలింగం, గామ సర్పంచ్ గీతారాణి,తాసిల్దార్ శ్రీనివాస్,ఎస్సై విక్రమ్,ఎంఈఓ నాగ్యా నాయక్,ఏఎంసి వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్ లు హాజరై సీఎం కప్-2026క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కప్ క్రీడా పోటీలు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు దోహద పడుతాయని, గ్రామాల్లో ఎంతోమంది ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని,వారి ప్రతిభను చాటేలా విద్యార్థులు సీఎం కప్ క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకోవాలని,ఈ పోటీలతో గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి విద్యార్థులు మండలానికి మంచి గుర్తింపు తీసుకురావాలని, గ్రామీణ ప్రాంతాలలో క్రీడా ప్రతిభ కలిగిన క్రీడాకారులకు ప్రభుత్వం తగిన ప్రోత్సాహం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ మాధవి,సుధాకర్ చారి, నీలకంఠ, వివిధ పాఠశాలల పీఈటీలు,ఉపాధ్యాయులు, మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ల పరిధిలో మెరుపు దాడులు: ఎన్నికల నిబంధనల ఉల్లంఘనపై కఠిన చర్యలు

### - ఎన్నికల వేళ శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా 29 మంది బైండోవర్ - 31 లీటర్ల మద్యం సీజ్

**గద్వాల సూర్య న్యూస్:** పురపాలక ఎన్నికల నేపథ్యంలో జోగులాంబ గద్వాల జిల్లాలో మూడు పోలీస్ స్టేషన్ల పరిధిలో అక్రమ మద్యం రవాణాపై పోలీసులు మెరుపు దాడులు చేసి 31 లీటర్ల మద్యం సీజ్ చేయడం జరిగిందని, అలాగే పురపాలక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా 29 మందిని బైండోవర్ చేసినట్లు జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు తెలిపారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం సేజ్ చేసిన మద్యం వివరాలు గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మద్యం అక్రమ రవాణా పై ఒక కేసు కావడం జరిగింది. అలాగే అయిజ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన మద్యం అక్రమ రవాణాపై ఒక కేసు నమోదు కావడం జరిగింది. శాంతినగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం అక్రమ రవాణాపై రెండు కేసులు నమోదు చేసి మద్యం ను సీజ్ చేస్తూ కేసులు నమోదు పరచడం జరిగింది. గద్వాల్ టౌన్ పోలీస్ స్టేషన్ లో 12 మెమోలు జారీ చేసి 20 మందిని బైండోవర్ చేయడం జరిగింది. అలాగే అయిజ పోలీస్ స్టేషన్లో ఏడు మెమోలు జారీ చేసి 7 మంది బైండోవర్ చేయడం జరిగింది. అలాగే శాంతినగర్ పోలీస్ స్టేషన్ లో రెండు మెమోలు జారీ చేస్తూ ఇద్దరిని బైండోవర్ చేయడం జరిగింది. మొత్తం మూడు పోలీస్ స్టేషన్లలో 21 మెమోలు జారీ చేసి ఎన్నికలవేళ శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా 29 మందిని ( రౌడీ షీటర్స్ మరియు ఫుల్ మంగర్స్) బైండోవర్ చేయడం జరిగింది. ఎన్నికల సమయంలో మద్యం ద్వారా ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నాలను అడ్డుకునేందుకు పోలీస్, శాఖ కఠిన నిఘ ఉంచిందని జిల్లా ఎస్పీ తెలిపారు. అక్రమ మద్యం నిల్వలు, రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించిన వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

## పర్యావరణ అనుమతులు మంజూరు పట్ల హర్షం : జిల్లా సాధన కో కన్వీనర్ నరసింహ



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణ పేట జిల్లా రైతులకు సాగునీరు మరియు త్రాగునీరు అందించే మక్తల్ - నారాయణ పేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం కు కేంద్ర పర్యావరణ అనుమతులు మంజూరు పట్ల జల సాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్.నర్సింహా,భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబా, భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఒకరికి ఒకరు మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా పేట జిల్లా రైతులకు సాగునీరు రావడానికి కృషి చేసిన నాయకుల,ప్రజాప్రతినిధుల పోరాటాలు,ఉద్యమాలు గుర్తుచేసుకుని కృతజ్ఞతలు తెలిపారు.అదే విధంగా ఈ ఎత్తిపోతల పథకం ద్వారా సాగు నీరు ఇవ్వడానికి కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ గారికి,ఉత్తమ్ కుమార్ రెడ్డి గారికి,వాకిటి శ్రీహరి గారికి, నారాయణ పేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి గారికి,ప్రభుత్వ అధికారులకు,అఖిల పక్ష నాయకులకు,వివిధ సంఘాల నాయకులకు, విద్యావంతులకు, మేధావులకు, రైతులకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. మక్తల్ - నారాయణ పేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం పనులు వెంటనే ప్రారంభం చేసి జిల్లా రైతులకు సాగునీరు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పటేల్ రంగా రెడ్డి, ఆకుల బాలప్ప,ప్రవీణ్, మైపాల్ రెడ్డి,లక్ష్మీకాంత్, నారాయణ, విశ్వనాథ్ రెడ్డి, నర్సిములు,ప్రభు మిస్కిన్, నాగార్జున,లక్ష్మీనారాయణ, రాము, బాలప్ప,బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మీడియాసెంటర్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్



**నాగర్‌కర్నూల్,సూర్యన్యూస్:** రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మాధ్యమాల్లో ప్రచారమవుతున్న రాజకీయ వార్తలపై పటిష్టమైన నిఘా ఉంచాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని డీపీఆర్ ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (వీజవీజ) కేంద్రాన్ని అదనపు కలెక్టర్ దేవ సహాయం తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ రోజువారీగా దినపత్రికలు, స్థానిక టీవీ ఛానళ్లలో ప్రసారమయ్యే వార్తలను నిశితంగా గమనించాలని సూచించారు. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ప్రచారం అవుతున్న అంశాలను వెంటనే గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనుమానిత పెయిడ్ న్యూస్‌పై ప్రత్యేక దృష్టి సారించి, వాటి వివరాలను ఎప్పటికప్పుడు రిజిస్టర్లలో నమోదు చేయాలన్నారు. సోషల్ మీడియాలో ప్రచారమయ్యే తప్పుడు వార్తలు, తప్పుదారి పట్టించే ప్రకటనలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మీడియా సెంటర్‌కు సంబంధించిన అన్ని రకాల రికార్డులు, డాక్యుమెంటేషన్‌ను పక్కాగా నిర్వహించాలని సిబ్బందికి కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి కిరణ్ కుమార్, పౌర సంబంధాల శాఖ కార్యాలయ సిబ్బంది వెంకటయ్య, శ్రీను, శివ, రాము పాషా తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన 12వ వార్డు రాజనగరం బిఆర్ఎస్ నాయకులు



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** వనపర్తి మున్సిపాలిటీ 12వ వార్డు రాజనగరం, వడ్డే వాడకు చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం నంది హిల్స్ ఎమ్మెల్యే కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వీరికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు.12వ వార్డు రాజనగరం వడ్డేవాడకు చెందిన 50 మంది బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు రాజనగరంకు చెందిన కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువాలను కపి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. నేడు కాంగ్రెస్ పార్టీ హయాంలో రాజానగరం త్వరితగతిన అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన, సంక్షేమ పథకాలను ఆకర్షించి నేడు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు నాయకులు, కార్యకర్తలు పేర్కొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ ప్రతి ఒక్కరిని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటుందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నక్క రాణి ఔ/rా నక్కరాజుని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో 12వ వార్డు రాజనగరం కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మాజీ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## జలాల్‌పూర్ చెక్‌పోస్ట్ వద్ద రూ.4,17,200/- నగదు పట్టివేత : టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు





**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్:** మున్సిపాలిటీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని జలాల్‌పూర్ చెక్‌పోస్ట్ వద్ద ఖ్లీు ఫ్లయింగ్ స్కాడ్ టీం వాహనల తనిఖీల సందర్భంగా 1)యాద్గిరి నుండి నారాయణపేట వస్తున్న మహమ్మద్ యూనస్ వద్ద 2,17,200/- రూపాయలు, 2) కర్నాటక నుండి నారాయణపేటకు వస్తున్న నాగిరెడ్డి, అశోక్ నగర్, నారాయణపేట. చెందిన వ్యక్తి వద్ద రూ.2,00,000/- లక్షల నగదును మొత్తం 4,17,200 రూపాయలు పట్టుకున్నట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. తదుపరిచర్యల నిమిత్తం జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని నగదు గ్రీవెన్స్ కమిటీకి అప్పగించడం జరిగిందని ఎస్ఐ వెంకటేశ్వర్లు వెల్లడించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో చెక్‌పోస్టుల వద్ద నిరంతరం వాహనాల తనిఖీలు మరింత కఠినంగా కొనసాగుతాయని, ప్రజలు నగదు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకురవొద్దునీఎస్ఐ తెలిపారు.

# కొల్లాపూర్ మున్సిపాలిటీపై బీఆర్ఎస్ దృష్టి

- కాంగ్రెస్ హామీల వైఫల్యంతో ప్రజల్లో మారుతున్న భావజాలం
- కొల్లాపూర్ పట్టణ రాజకీయాల్లో కీలక మార్పులు



**కొల్లాపూర్. సూర్య న్యూస్:** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్న అసంతృప్తి ప్రజల్లో విస్తృతంగా వ్యక్తమవుతుండటంతో, కొల్లాపూర్ మున్సిపాలిటీపై మరోసారి భారత రాష్ట్ర సమితి పట్టం కట్టే అవకాశాలు బలపడుతున్నాయని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా ఆరు గ్యారెంటీలు అమలుకాకపోవడం, కొత్త పెన్షన్లు మంజూరు కాకపోవడం, రైతుబంధుపై స్పష్టత లేకపోవడం వంటి అంశాలు ప్రజల్లో నమ్మకాన్ని దెబ్బతీశాయని బీఆర్ఎస్ నేతలు విమర్శిస్తున్నారు. కాంగ్రెస్ అంటేనే మోసాలు, కుంభకోణాల పార్టీ అన్న భావన ప్రజల్లో బలపడుతోందని, ప్రజలు మోసపోయి గోసపడుతున్నారని వారు పేర్కొంటున్నారు. అంతేకాదు, కొల్లాపూర్‌లో బెదిరింపు రాజకీయాలు నడుస్తున్నాయన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఇటీవలి సర్పంచ్ ఎన్నికల్లో ఔట్సోర్సింగ్ ఉద్యోగులను బెదిరించి ఓట్లు దండుకున్నారన్న ఆరోపణలు, గ్యాస్ గోదాంలో డెలివరీ బాయ్స్‌ను తొలగించడంలాంటి కక్ష సాధింపు చర్యలను ప్రజలు గమనిస్తున్నారని బీఆర్ఎస్ శ్రేణులు అంటున్నాయి. ఈ పరిస్థితుల్లో పట్టణ ప్రజలు ఆలోచనతో కూడిన నిర్ణయం తీసుకునే దిశగా అడుగులు వేస్తున్నారని వారు అభిప్రాయపడుతున్నారు.ఈ నేపథ్యంలో కొల్లాపూర్ పట్టణ ప్రజలు మేధావులు, విద్యావంతులు, యువత కలిసి బీఆర్ఎస్‌కు మద్దతుగా నిలిచి అత్యధిక వార్డు మెంబర్లను గెలిపించి కొల్లాపూర్ మున్సిపాలిటీపై బీఆర్ఎస్ జెండాను ఎగురవేయాలనే సంకల్పంతో ఉన్నారని పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా చెబుతున్నారు. మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తూ ప్రతి కార్యకర్తను కలిసి మనోధైర్యం కల్పిస్తూ ప్రచారాన్ని మరింత బలోపేతం చేస్తున్నారని తెలిపారు.ఇదే సమయంలో 19వ వార్డులో రాజకీయ సమీకరణలు మరింత స్పష్టమయ్యాయి. కొల్లాపూర్ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన పట్టణ కీలక నేత మౌనిక అశోక్ కుమార్ ముదిరాజ్ దంపతులు, 19వ వార్డుకు చెందిన మరికొంతమంది కార్యకర్తలు బీరం హర్షవర్ధన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ చేరికలతో ఆ వార్డులో బీఆర్ఎస్ బలం గణనీయంగా పెరిగిందని పార్టీ నేతలు వెల్లడించారు. మొత్తంగా చూస్తే, కాంగ్రెస్ పాలనపై పెరుగుతున్న అసంతృప్తి, బీఆర్ఎస్‌లోకి జరుగుతున్న చేరికలు, కార్యకర్తల ఉత్సాహం కలిసి కొల్లాపూర్ మున్సిపాలిటీ రాజకీయ దిశను మార్చే సంకేతాలు ఇస్తున్నాయని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రజలు జాగ్రత్తగా ఆలోచించి ఓటు వేసి తెలంగాణకు రుణం తీర్చుకుంటారనే ఆశాభావాన్ని బీఆర్ఎస్ నేతలు వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజల పక్షాన సమస్యలపై ప్రశ్నించే గొంతుక అవుతా



**సూర్య, వనపర్తిప్రతినిధి:** మున్సిపాలిటీ ఎన్నికల్లో బీసీ పొలిటికల్ జెఎసి బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే ప్రజల పక్షాన సమస్యలపై ప్రశ్నించే గొంతుక అవుతారని, ప్రజలకు ఉత్తమ సేవలు అందించడమే మా ఎజెండా అని జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని 3వ వార్డు నుంచి బీసీ పొలిటికల్ జెఎసి కౌన్సిలర్ అభ్యర్థిగా దేవర శివ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.పాత బజార్ నుంచి బిసి పొలిటికల్ జేఏసీ నాయకులు వార్డు ప్రజలతో కలిసి భారీ ర్యాలీతో మున్సిపల్ కార్యాలయానికి చేరుకొని నామినేషన్ వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా పట్టణంలో ప్రజలకు విద్య, వైద్యంతో పాటు ఏ సమస్య వచ్చినా బీసీ పొలిటికల్ జేఏసీ ముందు వరుసలో ఉండి సమస్యల పరిష్కారానికి పోరాటం సాగించిందన్నారు.గత మున్సిపల్‌కౌన్సిల్‌లో అన్ని పార్టీల కౌన్సిలర్లు ప్రజాధనాన్ని కొల్లగొట్టడంతో పాటు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ ప్రజా సమస్యలను గాలికి వదిలేశారని విమర్శించారు.బీసీ పొలిటికల్ జేఏసీ చేసిన పోరాట ఫలితమే నేడు పట్టణంలో రోడ్డు విస్తరణ పనులు మళ్లీ మొదలయ్యాయని, అలాంటి మాకు ఒకసారి ప్రజలు అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.అన్ని పార్టీల అభ్యర్థులు గెలుపొందిన తర్వాత వారి వ్యక్తిత్వాన్ని నిర్మించుకుంటారు కానీ, బీసీ పొలిటికల్ జేఏసీ మాత్రం అలా కాదన్నారు. మొదటగా సమస్యలపై క్షేత్రస్థాయిలో పోరాటం చేసిన తర్వాతే ఎన్నికల బరిలో నిలుస్తూ రాజకీయంగా ముందుకు వస్తున్నామన్నారు. మూడో వార్డు తరఫున బరిలో ఉన్న బీసీ పొలిటికల్ జేఏసీ పట్టణ అధ్యక్షుడు దేవర శివను ప్రజలు ఆశీర్వదిస్తే కౌన్సిలర్ గానే కాకుండా ఉన్నత స్థానంలో ఉండి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తాడని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రభుత్వంతో, మంత్రులతో, స్థానిక ఎమ్మెల్యేలతో బీసీ పొలిటికల్ జేఏసీకి ఉన్న అనుబంధాన్ని ఉపయోగించి పట్టణ అభివృద్ధికి మరింత కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి నాయకులు వివి గౌడ్, ధర్మేంద్ర సాగర్, నారాయణ సాగర్, నాగరాజు, నరేందర్ సాగర్, పేట శివ యాదవ్, రాజోలి సురేష్, మహబూబ్, చాంద్ పాషా, బాలగౌడ్ పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలను పగడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్‌నగర్, సూర్యప్రతినిధి:** మునిసిపల్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రిసైడింగ్,సహాయ ప్రిసైడింగ్ అధికారుల శిక్షణా కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. త్వరలో జరగనున్న మునిసిపల్ ఎన్నికలను అన్ని రాజకీయ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకునే అవకాశం ఉన్నందున, ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రిసైడింగ్ అధికారులు అత్యంత బాధ్యతాయుతంగా, అప్రమత్తంగా తమ విధులను నిర్వర్తించాలని సూచించారు. శిక్షణా కార్యక్రమాన్ని పూర్తిగా శ్రద్ధగా విని, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని అంశాలపై సమగ్ర అవగాహన పొందాలని తెలిపారు. ఏవైనా సందేహాలు ఏర్పడితే, ప్రిసైడింగ్ అధికారులకు అందజేసిన కరదీపికను జాగ్రత్తగా అధ్యయనం చేసి, చట్టబద్ధంగా, స్వేచ్ఛాయుతంగా మరియు నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించారు. అలాగే, తమకు కేటాయించిన పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌కు సకాలంలో చేరుకొని, ఫారం--12కు సంబంధించిన అన్ని ఎన్నికల సామగ్రిని పూర్తిగా పరిశీలించి, ఏవైనా లోపాలు ఉన్నాయా లేదా నిర్ధారించుకోవాలని సూచించారు. తమకు కేటాయించిన సిబ్బందిని సమన్వయంతో సమీకరించి, అందరూ కలిసికట్టుగా ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శివేంద్ర ప్రతాప్, సీఎంఓ సుధాకర్ రెడ్డి, మాస్టర్ శిక్షకులు బాలు యాదవ్ బైకాని, నాగరాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా : అచ్చంపేట టౌన్, అచ్చంపేట రూరల్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా : ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757